నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శనివారం జులై 20, 2024 www.navatelangana.com

సైనిక్ స్కూల్లో మెడికల్ క్యాంప్

- మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి

నవతెలంగాణ-ఖానాపురం



అశోక్ నగర్ గ్రామంలోని సైనిక్ స్కూల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తెలిపారు. కలుషిత ఆహారం తీసుకోవడం పట్ల విద్యార్థులకు వివరించారు. పరిశుభ్రమైన నీటినే తాగాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున దోమలు ప్రబలే అవకాశముందని, దోమల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రక్త పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో దశలవారీగా హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన వైద్యం అందించడంతో పాటు మందులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్ఎంలు సుజాత, రమాదేవి, విజయ, విజయారాణి, తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యాంత్రికరణ నాటుతో సమయం, డబ్బు ఆదా

నవతెలంగాణ-నెక్కొండ

రైతులు వ్యవసాయ వరిసాగులో యాంత్రికరణతో రైతులకు డబ్బులతో పాటు సమయం ఆదా అవుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ అన్నారు. మండలంలోని రెడ్లవాడ గ్రామంలో కప్పల బాలరాజు యాంత్రీకరణ ద్వారా వరినాటు క్షేత్రాన్ని ఏఓ నాగరాజుతో కలిసి సందర్శించి వరి సాగులో మెళకువలు రైతులకు సూచించారు. యంత్రంతో వరినాటుకు కేవలం ఎకరాకు ఐదు వేలు మాత్రమే ఖర్చు కావడంతో నాటు, నారుమడి, నారు మోయుట ఖర్చులు మిగులు తాయన్నారు. ఎకరాకు కేవలం 12కిలోల విత్తనం గింజలు మాత్రమే సరిపోతాయని, 20రోజుల వయస్సున్న నారును నాటుటకు ద్వారా పిలకల సంఖ్య అధికంగా రావడంతో పాటు కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. యంత్రంతో వరినాట్లు వేసిన క్రమంలో పంటలో గాలి, వెలుతురు విశాలంగా ఉండి చీడపీడల ఉధృతి తగ్గి పంటల దిగుబడులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఏఓ నాగరాజు, ఏఈఓ రాజీవ్‌లోచన్, రైతులు శివలాల్, శ్రీను, రాజు, రంజిత్, లింగయ్య, గట్టయ్య పాల్గొన్నారు.



రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-నర్సంపేట

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిళి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి బీ.భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ వర్తింప జేయాలన్నారు. రైతులకు పంట రుణాలు, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేయాలన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేయాలన్నారు.రైతుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు ఆబర్ల రాజన్న, కోడి సోమన్న, రాంమూర్తి, సోమన్న, కాంతరావు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి

అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మండలంలోని ఏనుగల్లు గ్రామ పంచాయతీలో రైస్ మిల్లు, హై స్కూల్, పల్లె ప్రకతి వనంను సందర్శించి అక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం హై స్కూల్‌లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, మండల నోడల్ అధికారి జి. లింగా రెడ్డి, ఏపీఓ సుశీల్ కుమార్, ఏపీఎం కష్ణమూర్తి, ఈసి రాజు, సిసి సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు యాకూబ్ పాషా, రాజు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ రుణాలపై అవగాహన

నవతెలంగాణ-కాశిబుగ్గ

బ్యాంకుల జాతీయకరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఓసిటీలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వ్యవసాయ రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ మేనేజర్ హితేంద్రనాథ్ శ్రీవత్సవ మాట్లా డుతూ బ్యాంకుల జాతీయకరణ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రగతి ఇండస్ట్రియల్ ఎస్టేట్ బ్రాంచ్ వరంగల్ బ్రాంచ్ సంయుక్తంగా నిర్వహించిన కిసాన్ మాహ్ వేడుకలలో భాగంగా వ్యవసాయ వ్యవసాయ సంబంధిత రుణాల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా రైతులకు, డ్వాక్రా గ్రూపు మహిళలకు లెటర్స్ అందజేశారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలీ రాజు, చీఫ్ మేనేజర్ సురేంద్ర సింగ్ చౌహాన్ బ్యాంకు అధికారులు రాజేష్, గోపికష్ణ, మధుకర్‌గౌడ్, విఠల్‌కుమార్, శ్రీనివాస్, కరుణశ్రీ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామానికి చెందిన సాతుపల్లి సంపత్ అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం మరణించగా మతుని కుటుంబ సభ్యులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎద్దు సత్యనారాయణ, మార్నేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈ నెల 15నుంచి 20వరకు నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 37వ డివిజన్ గిరిప్రసాద్‌నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, సెక్టార్ సూపర్వైజర్ ఆశాదేవి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో రెండున్నర సంవత్సరాల పిల్లల నుండి నర్సరీ ఎల్కేజీ యూకేజీ వరకు ఉచితంగా బుక్స్, భోజనం అందించి పాటలు చెప్పడమే కాకుండా సాంస్కృతిక ఆటపాటలు కథలు నేర్పిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలన్నారు. గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పోషక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జయశ్రీ, సాహెద బేగం, ఆయాలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్ అన్నారు. మండలంలోని ఇస్లావత్‌తండా పాఠశాలలో 12 ఏండ్లుగా పని చేసి బదిలీపై వెళుతున్న మహ్మద్ మోహీన్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గైర్హాజరైన వైద్య సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని ఆదేశం

విద్యార్థులు లేకపోవడంతో ఆగ్రహం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని పలు పాఠశాలలను, ఆరోగ్య, ఆరోగ్య ఉప కేంద్రాలను,అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల హజరుతో పాటు విద్యార్థులు హాజరు, బొల్లికొండ పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంపై కలెక్టర్ విస్మయం చెందారు. పది గంటల సమయం దాటాక ఆరోగ్య కేంద్రానికి ఒక్కరే హజరవ్వడం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి గైర్హాజరైన వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు, ఆసుపత్రిలో వ్యవస్థను గాడిన పెట్టాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. బొల్లికొండ పాఠశాలలో విద్యార్థి ఒక్కరే హజరవ్వడం, ఆ విద్యార్థి అక్షరమాలను చదువక పోవడంతో ఉపాధ్యాయులపై ఆసహనం వ్యక్తం చేసి వారం పాటు అధికారులు పాఠశాలను సందర్శించి ఫోటోలు, నివేదిక పంపాల్సిందిగా ఆదేశించారు. బొల్లికొండలో అంగన్‌వాడీ కేంద్రానికి కెనాల్ దాటి వెళ్లేందుకు భయపడాల్సి వస్తోందని కెనాల్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థి సామర్థ్యాన్ని పరిశీలించగా పాఠ్యాంశం చదువక పోవడం పట్ల విద్యార్థుల్లో పఠనశక్తిని పెంపొందించాలని హెచ్‌ఎం రంగారావుకు కలెక్టర్ సూచించారు. నెక్కొండలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అప్పల్‌రావుపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి పాఠశాలలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని, విద్యార్థులకు పచ్చదనమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించాలన్నారు. మహిళలు గ్రామాల్లో దొరికు ముడిసరుకులతో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని, కిరాణం, మీసేవాల కేంద్రాల ఏర్పాట్లు స్వయం ఉపాధిని ఎంచుకుని అన్ని రంగాల్లో రాణించాలని తోపనపల్లిలో జరిగిన మహిళా సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హజరై సంఘ సభ్యులకు ఉపాధి రంగాల ఎంపికపై పలు సూచనలు చేశారు. నెక్కొండ వ్యవసాయశాఖ కార్యాలయాన్ని జెడీఏ ఉషాదయాల్‌తో కలిసి సందర్శించి రైతు రుణమాఫీపై వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణాధికారులతో చర్చించారు. రైతులకు వ్యవసాయ సాగుపై సూచనలు చేయాలన్నారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి దరఖాస్తు, ఫిర్యాదుపై బాధితులతో మాట్లాడారు. ప్రజాపాలనలో గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీలపై లబ్దిదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజకుమార్, ఎంపీడీవో వీరేశం, ఆర్ఐ నరేందర్, హెచ్ఎంలు రంగారావు, రవీందర్, జేడీఏ ఉషాదయాల్, ఏఓ నాగరాజు, మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్, ఎస్సై మహేందర్, వివిధ గ్రామాల కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



చెరువుల ఆక్రమణల తొలగింపుకు ఆగస్టు 8 డెడ్‌లైన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, హన్మకొండ, కాజీపేట నగర పరిసర ప్రాంతాల్లోని పలు కీలక చెరువుల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో చెరువులు దురాక్రమణకు గురవుతున్నాయని హైకోర్టును ఆశ్రయించడంతో 1094 ఆక్రమణలను వెంటనే తొలగించి ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆగస్టు 8న నివేదికను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువు, కోట చెరువు, కాజీపేటలోని బంధం చెరువు పరివాహక ప్రాంతాల్లోని ఆక్రమణదారులకు, అనుమతి లేకుండి ఇండ్లను నిర్మించిన వారికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. జూన్ 21వ తేదీన రాష్ట్ర హైకోర్టు వెంటనే చర్యలు తీసుకొని ఆగస్టు 8వ తేదీలోపు హైకోర్టుకు నివేదికను సమర్పించాలని ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో ఈ చెరువుల పరిసర ప్రాంతాల్లోని ఎఫ్‌టిఎల్ పరిధిలోని నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చారు. వరంగల్ భద్రకాళి చెరువు పరిధిలో 249, చిన్నవడ్డెపల్లి చెరువు పరిధిలో 329, కోట చెరువు పరిధిలో 150, కాజీపేట బంధంపల్లి చెరువు పరిధిలో 366 నిర్మాణాలకు సంబంధించి యజమానులకు నోటీసులను అందచేశారు. నోటీసులకు 7రోజుల్లో వీరిచ్చే వివరణను బట్టి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. 2010లో వరంగల్ జిల్లాలో చెరువుల పరిరక్షణపై ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు హైకోర్టునాశ్రయించారు. వరంగల్ నగరంలోని చెరువులు దురాక్రమణకు గురవుతున్నాయని, వీటిని పరిరక్షించడంలో సంబంధితాధికారులు విఫలమయ్యారన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రాముఖ్యమైన సరస్సులను పరిరక్షించాలని కోరారు. ఆయన కోరిన వాటిలో రామప్ప, పాకాల, ధర్మసాగర్, లక్నవరం, గణపురం, వడ్డేపల్లి, భద్రకాళి, రంగసముద్రం (ఉర్సు), చిన్నవడ్డేపల్లి, కోట చెరువు, బంధం చెరువు తదితర చెరువులున్నాయి. ఈ క్రమంలో తొలుత వరంగల్ నగరంలోని భద్రకాళి, చిన్నవడ్డేపల్లి, కోట చెరవు, కాజీపేటలో బంధం చెరువుల పరిధిలో గుర్తించిన 1094 ఆక్రమణలను వెంటనే తొలగించి ఫోటోలతో సహా తీసుకున్న చర్యల నివేదికను హైకోర్టుకు సమర్పించాలని ఆదేశించారు.

ఇరుక్కుపోయిన మున్సిపల్ అధికారులు

భద్రకాళి, చిన్నవడ్డేపల్లి, కోట చెరువు, బంధం చెరువుల పరిధిలో ఇప్పటికే జారీ చేసిన నోటీసులకు 7 రోజుల్లో యజమానులు వివరణనిస్తారా ? లేదా ? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో ఎవరికైనా మున్సిపాల్టీ నుండి అనుమతి పొందినా, ఆ ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి వుంటుంది. ఇదిలావుంటే ఈ నిర్మాణాలన్నింటికీ ఇంటినెంబర్లను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జారీ చేయడం గమనార్హం. ఇదే క్రమంలో మున్సిపాల్టీకి ప్రజలు పన్నులు సైతం చెల్లిస్తున్నారు. దీంతో నోటీసులందుకున్న వారు సైతం హైకోర్టునాశ్రయించే అవకాశం లేకపోలేదు. ఇదిలావుంటే ఈ విషయంలో మున్సిపల్ అధికారులకు ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా వుంది. ఆ నిర్మాణాలను కూల్చివేస్తే యజమానులు కోర్టునాశ్రయించే అవకాశముంది. లేదంటే మున్సిపాల్టీని హైకోర్టు బాధ్యురాలిగా చేసే అవకాశముంది. దీంతో మున్సిపల్ అధికారులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఏదేమైనా దీని విషయంలో మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, కుడా అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. తీసుకున్న చర్యల నివేదిక ఫోటోలతో సమర్పించాలని హైకోర్టు ఆదేశించడం అడకత్తెరలో పోకచెక్క చందంగా మున్సిపల్ అధికారుల పరిస్థితి తయారైంది.

పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ, బిక్షాటన

నవతెలంగాణ-ఖానాపురం

గ్రామపంచాయతీలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ మండల అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్‌పాష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఉస్మాన్ పాషా మాట్లాడుతూ కొన్ని నెలలుగా ప్రభుత్వం పారిశుధ్య కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేసి ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోడ వీరన్న, ప్రధాన కార్యదర్శి గుగులోత్ బిక్షపతి, కార్యదర్శి అందే విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు కోడూరు వెంకటమ్మ, ఉపాధ్యక్షులు ఎస్కే యాకూబి, ప్పార్వతి, ప్రసన్న, ఐలయ్య, శ్రీను పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో జీపీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయితీ సిబ్బంది మండల కమిటీ అధ్యక్షుడు నకరికంటి రామచందర్ మాట్లాడుతూ జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇంటింటా బిక్షాటన కార్యక్రమాన్ని చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్డే కుమార్, ఈదుల వెంకన్న, చీదురు రజిని బాబు, సురేష్, మహేందర్, నరుకుడు వెంకటసోమయ్య, పద్మ శ్రీకాంత్, పి మహేందర్, చంద్రకళ, గజ్జల మౌనిక తదితరులు పాల్గొన్నారు.



పెరుగుతున్న గోదావరి

సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ అన్ని గేట్లు ఎత్తివేత

లోతట్టు ప్రాంతాల్లో మరపడవల ఏర్పాటు

నవతెలంగాణ ఏటూరు నాగారం (ఐటీడీఏ)

గోదావరిలో వరద ప్రభావం రోజురోజుకు పోటెత్తుతుంది ఎగువ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఆయా ఉపనదుల నుండి గోదావరిలో వరద నీరు భారీగా చేరడంతో గోదావరిలో వరద ఉధతి ఎక్కువైంది . ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి వరద శుక్రవారం సాయంత్రం నాటికి 11.6 మీటర్ల చేరుకొని ప్రవహిస్తుంది. వరద ఉధతి తీవ్రతను బట్టి వరద ప్రవాహం 14.830 చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. వరద 15.830 మీటర్ల చేరితే రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. అదే విధంగా వరద 17.360 మీటర్లకు చేరితే మూడవ ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేయనున్నారు. అయితే గోదావరిలో ప్రాణహిత, చేవెళ్ల ఇంద్రావతి, నదుల ద్వారా వరద ప్రవాహం పెరుగుతుంది. చతిస్గడ్, మహారాష్ట్ర ప్రాంతాల కురిసిన బరి వర్షాలతో గోదావరిలో వరద ప్రవాహం ఎక్కువైంది. తుపాకులగూడెం వద్ద గోదావరిపై నిర్మించిన సమ్మక్క సారల బ్యారేజ్ ఎత్తు 83 మీటర్లు ,కాగా ఇప్పటికే వరద 80 మీటర్లకు చేరుకొని ప్రవహిస్తుంది. ఇప్పటికే అధికారులు 47 లక్షల 53 వేల వేల క్యూబిక్ మీటర్ల నీటిని వదిలినట్లు తెలిపారు. బ్యారేజ్ వద్ద వరద ఉధతి ఎక్కువ కావడంతో 59 గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గంట గంటకు వరద ఉదతి ఎక్కువైంది. వరద ప్రవాహాన్ని గమనించిన జిల్లా అధికారులు గోదావరి వరద ప్రవాహం పై దష్టి పెట్టారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జరిచేశారు.



వాగులపై పడవల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఏటూరు నాగారం మండలంలోని కొండాయి, ఎలిసెట్టిపెల్లి గ్రామాలకు సమీపాన జంపన్న వాగు ప్రవహిస్తుండడంతో ఆ గ్రామస్తులు దాటడానికి అధికారులు మరపడవలను ఏర్పాటు చేశారు. ఎన్‌డీఆర్ ఎఫ్ బందాలు నిత్యం అక్కడే ఉంటూ లోతట్టు ప్రాంత ప్రజలను తరలిస్తున్నారు. వరద ఉధతి ఎక్కువైతే ప్రజలను సురక్షిత కేంద్రాలకు తరలించి వారికి అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నారు.

కాచి వడబోసిన మంచినీటినే తాగాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అమీనాబాద్, పాపయ్య పేట, కొనాపురం గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారి సరోజ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాలలో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు కూడా ప్రతి రోజు కాచి వడపోసిన మంచి నీటిని తాగాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని అన్నారు. ముఖ్యంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవాని, సూపర్ వైజర్ సువార్త, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ముంపు ప్రాంతాలను సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలంలోని ముంపు ప్రాంతాలను ములుగు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ శుక్రవారం సందర్శించారు.తెలంగాణ చత్తీస్‌గడ్ సరిహద్దు ప్రాంతమైన 163వ జాతీయ రహదారిపై గోదావరి వరదల కారణంగా ముంపు గురై రహదారిని పరిశీలించారు. అనంతరం గుమ్మడిదొడ్డి ప్రభుత్వ పాఠశాలను ముంపు ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గుమ్మడిదొడ్డి, కొంగల గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మలేరియా బారిన పడ్డ వారికి తగిన వైద్యం అందేలా చర్యలు చేపట్టి పంపు ప్రాంతాలలో శానిటేషన్ చేపట్టాలని అధికారం ఆదేశించారు. తదనంతరం బొమ్మనపల్లి, ఏడ్జెర్లపల్లి గ్రామలను పర్యటించి భారీ వర్షాల వల్ల పంపు ప్రాంతాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని అధికారలకు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఎంపీఓ శ్రీకాంత్, డిటి రాహుల్ చంద్ర వర్మ ఆర్ఐ కుమారస్వామి, సత్యేంద్ర, పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సంబరాలు

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మొదటివిడుత ఒక లక్షలోపు రైతులు తీసుకున్న రుణాన్ని గురువారం మాఫీ చేయడంతో ములుగు మండలం జాకారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎండీ లాల్‌పాషా అధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులతో కలిసి సంబరాలు జరుపుకొని బాలసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా లాల్ పాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతుల్లో వెలుగు నింపేందుకు రుణమాఫీని చేశారని, మిగతా రెండు లక్షల లోపు రైతులు తీసుకున్న రుణాన్ని కూడా ఆగస్టు 15లోపు మాఫీ చేసి తీరుతాడని ఆయన తెలిపారు. రుణమాఫీ అయిన రైతులు తిరిగి బ్యాంకులో రుణం పొందే అవకాశాన్ని ప్రభుత్వ కల్పించిందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముదం వేణు, ఎండి జానీ, గండ్రత్ ప్రవీణ్, వంతుర్తి కుమార్, చతుర్వేదంలో కనుకయ్య, ముప్పిడి భాగ్య, సాంబయ్య, శ్రీపతి రమేష్, మొగ్గం సాంబయ్య, కల్వల రవి, సంతోష్, కోర్నెల్, కొమరాజు రవి, తోట శ్రీకాంత్, ఆల్లె రాజు, పల్లెర్ల చిన్న సాంబయ్య, ఓరియంట్ రామస్వామి పాల్గొన్నారు.



వాజేడు : రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ రైతు ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను వ్యవసాయ సీజన్లో ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లక్ష రుణమాఫీ ఏకకాలంలో చేయకుండా నాలుగు దపాలుగా చేయడంతో రైతుకు ఎలాంటి ఉపయోగం జరగలేదని, అవి వడ్డీ రూపాన వెళ్లాయని అన్నారు.ఈ సందర్భంగా వాజేడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తల్లడి ఆదినారాయణ, చెన్నం ఎల్లయ్య, నరసింహచారి, ధనిశెట్టి రాంబాబు, రాణి, మేకల రాంబాబు, కాలేశ్వరపు సర్వేశ్వరరావు, బుద్దేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాశాల భవన నిర్మాణాలు చేపట్టాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవికుమార్

నవతెలంగాణ-వెంకటాపురం

నూతన కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో కొప్పుల రవికుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టీఎల్ రవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జూనియర్ కళాశాల భవనం లేక ఇప్పటి వరకు విద్యార్థులు చదువుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బిల్డింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు దాటిన విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు. ఇంగ్లీష్, తెలుగు, తరగతి గదిలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి సోడి అశోక్, ఉపాధ్యక్షులు సాయి, చందు, సహాయ కార్యదర్శి మల్లికార్జున్,లక్ష్మణ్, వంశీ పాల్గొన్నారు.



బోరు బావిని కంకరతో పూడ్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మంగపేట

తన పంట పొలంలోని బోరుబావిని కంకరతో పూడ్చిన దుండగులు ఉప్పుటూరి శివనాగేశ్వరరావు, ఉప్పుటూరి లలితాంబలపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన రైతు కొడం భిక్షపతి విలపిస్తూ తెలిపాడు. శుక్రవారం మండల కేంద్రంలో అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన గోడును వెళ్లబోసుకున్నాడు. పొలంకు వెళ్లే దారి విషయంలో జరిగిన గొడవలను దష్టిలో పెట్టుకొని కక్ష్య పెంచుకున్న శివనాగేశ్వరరావు, లలితాంబ కిరాయి మనుషులతో గత నెల 20వ తేదిన తన పొలంలో వేసుకున్న పాకను కూల్చడంతో పాటు సిమెంట్ స్తంభాలను ధ్వంసం చేశారని తెలిపాడు. దారి విషయంలో పెద్ద మనుషులు పలుమార్లు నచ్చజెప్పినా వినకుండా తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వాపోయాడు. కేవలం మాపై కక్ష్య సాధించాలనే మా పొలానికి ప్రధాన జల వనరుగా ఉండి కుటుంబానికి జీవనాధారంగా ఉన్న బోరుబావిని కంకర రాళ్లతో నింపి పనికి రాకుండా చేశారని విలపిస్తూ తెలిపాడు. సాటి రైతునని కూడా చూడకుండా నీటి ప్రాధాన్యత విలువ తెలిసి లక్షలు వెచ్చించి వేసుకున్న బోరు బావిని నాశనం చేసిన శివనాగేశ్వరరావు, లలితాంబల పై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని భిక్షపతి కోరాడు.



చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

నవతెలంగాణ-వెంకటాపురం

చేపల వేటకు వెళ్లి బానారి రాజు గల్లంతు ఎస్సై తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం సాయంత్రం0 మండల పరిధిలోని ఆలుబాక తానిపర్తి గ్రామానికి చెందిన బానారి రాజు (40)చేపల వేటకు వెళ్లాడు. వర్షం కురవడంతో ఒక్కసారిగా వాగులు పొంగాయి. ఇంటికి రాక పోవడంతో కుమారుడు సాయిరాం ఫిర్యాదు మేరకు అతని ఆచూకీ కోసం మూడు పడవలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.



సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..

నవతెలంగాణ-ఐనవోలు

మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ.రెండు లక్షల రుణమాఫీ లో భాగంగా గురువారం రూ.లక్షలోపు ఉన్న రైతుల రుణమాఫీ చేసిన శుభ సందర్భంగాశుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాలాభిషేకం చేశారు. నాయకులు, కార్యకర్తలు కలిసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వర్‌రావు, మండల మహిళా అధ్యక్షురాలు ఎలీషా, బొల్లెపల్లి మధు పోలేపల్లి బుచ్చిరెడ్డి, రాకేష్ రెడ్డి, బీరం దేవేందర్ రెడ్డి, కొత్తూరు సునీల్, కొత్తూరి ప్రతాప్, పైండ్ల సంపత్, గిర్క రాజు, ఇల్లందుల సారయ్య, ఏనుగు రవీందర్, సారయ్య మాన్పాటి రాజి రెడ్డి, సాయిరెడ్డి, మహమూద్ రహీం, భాషా, బండి సంపత్, గ్యాదర భాస్కర్, గద్దల సునీల్, చినరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఐనవోలు మండల పరిధిలోని పున్నేలు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన్ హోంగార్డు మోర సురేష్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య మాజీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు ఎలీషా, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇల్లందుల సారయ్య, తాండ్ర కోమలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు అమలు చేయాలి

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

భారత కమ్యూనిస్టు పార్టీ

రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

నవతెలంగాణ-హసన్ పర్తి



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజా అవసరాలు చెప్పండని దరఖాస్తులు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజా పాలన దరఖాస్తులను పరిష్కరించక పోవడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన దరఖాస్తులను వెంటనే విడుదల చేసి దళిత, బహుజన, వెనుకబడిన పేదలను ఆదుకోవాలని నేదునూరి జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ హసన్‌పర్తి మండల సమితి ఆధ్వర్యంలో మండల తహసీల్దారు కార్యాలయం ముందు దోమ రాకేష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మాటల్లో ప్రజా పాలన అని చెప్పుతున్నారే తప్ప నిజమైన నిరుపేదలకు, సెంటు గుంటలేని దళిత బహుజనులకు ఇప్పటివరకు ఇంటి స్థలం కేటాయించి ఒక్క ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలా లేకపోవడం సిగ్గుచేటైన విషయమన్నారు.సీపీఐ జిల్లా సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా హసన్‌పర్తి ఎమ్మార్వో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం బీకేఎంయూ జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వంగపాడులో పెగడపల్లి, గుండ్ల సింగారం, పలువేల్పులలో గుడిసెలు వేసుకొని అష్ట కష్టాలు పడుతున్నారని, వెంటనే వారికి నివాస స్థలాల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల సీపీఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి, హసన్ పర్తి మండల సీపీఐ సహాయ కార్యదర్శులు రేణిగుంట్ల రాజయ్య, దోమ మధున, జ్యోతి, భరత్, గోపి, బుచ్చిరెడ్డి, సాగర్, పెగడపల్లి వెంకటలక్ష్మి, రాధమ్మ, సురేఖ, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ఐఎస్‌టీఈ న్యూఢిల్లీ ఉత్తమ ఫ్యాకల్టీ చాప్టర్ అవార్డు

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాస్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు 2023-2024 విద్యా సంవత్సరానికి ఐఎస్ టీఈ న్యూఢిల్లీ వారు తెలంగాణ విభాగానికి గానూ ప్రతిష్టాత్మక ఐఎస్ టీఈ కిట్స్ చాప్టర్ కు ఉత్తమ ఫ్యాకల్టీ చాప్టర్ అవార్డుతో సత్కరించిందని కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్ రెడ్డి తెలిపారు. జూన్ 22వ తేదీ 2024న భువనేశ్వర్‌లో జరిగిన 53వ ఐఎస్ టీఈ జాతీయ వార్షిక సదస్సు సందర్భంగా ఈ అవార్డును ప్రధానం చేసినట్టు తెలిపారు. మాజీ ఎంపీ, కిట్స్ ఛైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మికాంత రావు తెలంగాణ విభాగానికి గానూ ఐఎస్ టీఈ కిట్స్ ఉత్తమ ఫ్యాకల్టీ చాప్టర్ అవార్డును అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాని అత్యుత్తమ నాయకత్వం, విస్తృతమైన కార్యకలాపాలకు గుర్తింపుగా ఉందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ సర్టిఫికేట్ విద్యా నైపుణ్యం, ఆవిష్కరణల పట్ల కిట్స్ యొక్క నిబద్ధతను చెబుతుందని తెలిపారు. కిట్స్ తరపున అవార్డును స్వీకరిస్తూ, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, హెడ్, సి-ఐ స్క్వేర్‌ఆర్‌ఈ (సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) ప్రొఫెసర్ కె.రాజనరేందర్ రెడ్డితో పాటు ఈ వేడుకకు ప్రముఖులు ప్రొఫెసర్ అచ్యుత సమంత, కెఐఐటి విశ్వవిద్యాలయం, కెఐఎస్ఎస్ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ప్రతాప్ సింగ్, సాహెబ్ దేశాయ్, ఐఎస్ టీఈ న్యూఢిల్లీ అధ్యక్షుడు ప్రొఫెసర్ దీపక్ కుమార్ బెహెరా, కెఐఎస్ఎస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, కెఐఐటి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సరంజిత్ సింగ్, ప్రొఫెసర్ ప్రశాంత రౌత్రే, కెఐఎస్ఎస్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జ్ఞాన రంజన్ మొహంతి, కెఐఐటి యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఐఎస్ టీఈ న్యూఢిల్లీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సయ్యద్ మాజిద్ అలీలు పాల్గొన్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ, “2024కి గానూ విశిష్ట పూర్వ విద్యార్థుల ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్న ప్రొఫెసర్ కె.రాజనరేందర్ రెడ్డిని, కిట్స్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ శాలువా, జ్ఞాపికతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి ఐఎస్ టీఈ కిట్స్ వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు, ఇంటరాక్టివ్ సెషన్‌లలో చురుకుగా పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, ఐఎస్ టీఈ కిట్స్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ హెచ్.రమేష్ బాబు, డాక్టర్ టి.సెంథిల్ మురుగన్, కిట్స్ అలుమ్ని అఫైర్స్, ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ ఇంచార్జి ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శ్రీకాంత్, ఫ్యాకల్టీ ఇంచార్జి డాక్టర్ ఓ.అంజనేయులు, కిట్స్ పీఆర్‌ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల హెడ్స్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భాధ్యతగా చెట్లు పెంచాలి..

గ్లోబల్ మెడ్ లా సంస్థ ఫౌండర్ మట్టేపెల్లి అభిషేక్

నవతెలంగాణ-నయీంనగర్



సమాజ శ్రేయస్సుకై ప్రతి పౌరుడు భాధ్యతగా చెట్లు పెంచాలని గ్లోబల్ మెడ్ లా సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ మట్టెపల్లి అభిషేక్ అన్నారు. హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం రోజున జరిగిన ఆదర్శ లా కాలేజీ ఎఫ్ 3 ఫెస్ట్ కార్యక్రమంలో సేవ్ నేచర్ - సేవ్ ఫ్యూచర్ నినాదంతో మొక్కలు పెంచడం అందరు అలవాటు చేసుకోవాలని కోరారు. హన్మకొండ జిల్లా న్యాయమూర్తి సీహెచ్. రమేష్ బాబు సంస్థ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లోబల్ మెడ్ లా సంస్థ ద్వారా ప్రతి పౌరుడిని మేల్కొపుతామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో మెడికల్, న్యాయ అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లా కాలేజ్ ఛైర్మెన్ బార విద్యాసాగర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతంగి రమేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి





హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. కాజీపేట దర్గాలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందితో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భరోసానందించాలని కలెక్టర్ సూచించారు. బస్తీ దవాఖానకు సంబంధించిన గదులను, వైద్యులు, సిబ్బంది, ప్రజలకు వైద్య సేవలందించే రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు సిబ్బంది హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. వైద్య సేవల కోసం అక్కడికి వచ్చిన పేషంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను, మందుల లభ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, బస్తీ దవాఖానాల నోడల్ అధికారి ఇఫ్తేకారు అహ్మద్, మెడికల్ అధికారి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌వోబీ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ఆర్అండ్‌బిశాఖ ఆధ్వర్యంలో దర్గా కాజీపేట నుండి భట్టుపల్లి వైపు నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీని)ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య వివిధ శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎల్ సి-60 వద్ద నిర్మిస్తున్న ఆర్‌వోబీకి సంబంధించి భట్టుపల్లి వైపు, హనుమకొండ వైపు కొనసాగుతున్న నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భట్టుపల్లి వైపు ఉన్న అలైన్‌మెంట్‌ను పరిశీలించారు. ఆర్వోబీ నిర్మాణానికి కావలసిన ల్యాండ్ అలైన్‌మెంట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ ఆర్‌వోబీ, కుడా మాస్టర్ ప్లాన్‌కు, అలైన్‌మెంట్ మ్యాచ్ అవుతుందా అని కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఆర్‌అండ్‌బీ ఈఈ సురేష్ బాబు, కాజీపేట తహశీల్దార్ బావుసింగ్, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే నిలుపుదల చేయాలి

కలెక్టర్ ప్రావీణ్యను కోరిన సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం

నవతెలంగాణ-సుబేదారి

చెరువులు, కుంటలలో పేదలు మధ్యతరగతి ప్రజలు వేసిన ఇండ్లను కూల్చివేయాలని హైకోర్టు డైరెక్షన్ పేరుతో మున్సిపాలిటీ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే నిలుపుదల చేయాలని, ఆభూములలో గత 30 సంవత్సరాల నుండి ఇండ్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు భూమి బదలాయించి పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం కలెక్టర్ ప్రావీణ్యను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కార్యాలయంలో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఉన్న బంధం చెరువు, గోపాలపురం చెరువు, కోట చెరువు, భద్రకాళి చెరువులను ఆక్రమించారనే పేరుతో పేదలు నివసిస్తున్న నాగేంద్రనగర్, ప్రగతినగర్, వీవర్స్ కాలనీ, ఇతర కాలనీలలో హైకోర్టు ఆదేశాల పేరుతో మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చి కూల్చుతామని చెప్పడం ప్రజలు చాలా ఆందోళనకు గురవుతున్నారన్నారు.పేద, మధ్యతరగతి ప్రజలకు గత 30 సంవత్సరాలుగా నివాసముంటున్న వీరు మున్సిపాలిటీ నుండి ఇంటి నెంబర్‌లు వచ్చాయన్నారు. నల్లా, ఇంటి పనులు చెల్లిస్తున్నారని, కరెంటు బిల్లులు కడుతున్నారని, అక్కడే అన్ని రకాల ప్రభుత్వ గుర్తింపులు ఉన్నాయని అయినా కూడా నోటీసులు ఇచ్చి కూలుస్తామని చెప్పడం చాలా అన్యాయమన్నారు. దీంతో ఆయా ప్రాంతాలలోని ప్రజలు భయాభ్రాంతులకు, అభద్రతకు గురౌతున్నారు. ఇట్టి ఇండ్లు కూలిస్తే వీరికి ఎలాంటి ఆధారం లేకుండా రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని,. ఇదే బంధం చెరువు పరిధిలో ఇప్పటికే అనేక ప్రభుత్వ కార్యాలయాలకు, వివిధ వర్గాలకు పీఎఫ్, డిఆర్డిఏ, కాజీపేట తహసీల్దార్ కార్యాలయం, మూగ చెవిటి, ఫోరెన్సిక్ ల్యాబ్, ఎక్స్ సర్వీస్ అధికారులకు, విలేఖరులకు, కుల సంఘాలకు ప్రభుత్వమే స్థలాలు కేటాయించారని ఆయన తెలిపారు. కావున గత 30 సంవత్సరాల నుండి పేద, మధ్యతరగతి ప్రజలు వేసుకొన్న ఇండ్లకు రక్షణ కల్పించి ఆ భూమిని బదిలాయించి పట్టాలు ఇవ్వాలని



ఆయన కలెక్టర్ ను కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి









తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వడంతో పాటు గతంలో నిర్మించిన డబుల్ బెడ్రూంలు నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం హన్మకొండ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో గుడిసె వాసులతో కలసి ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమానికి జిల్లా సమితి సభ్యుడు కొట్టేపాక రవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్రె భిక్షపతి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో పాలన కొనసాగిస్తుందని, అదే విధంగా కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఒక్కటైనా ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేక సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారందరికీ వర్తింప చేసి ఇళ్ళ పట్టాలు ఇచ్చి పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం నిరుపేదలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఏశబోయిన శ్రీనివాస్, కొట్టెపాక రవి, దామెర సుదర్శన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రొంటాల దేవా, నాయకులు గుంటి రాజేందర్, అమృతయ్య, జి.శివ కుమార్, విజయలక్ష్మీ, మంగా,మౌనిక, పి. రాము, ఎం. నారాయణ, కె.అనిల్, భూ పోరాట నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుడిసె వాసులకు శాశ్వత పట్టాలివ్వాలి

శాయంపేట:

మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 633 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులకు శాశ్వత పట్టాలు జారీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడిసెవాసులకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళతన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతికి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, నాయకులు ఒల్లాల రమేష్, సిరిగిరి రాము, ముంద్రాతి రమేష్, భోగి రమేష్, ఎండి గౌసియా, సుల్తానా, రమాదేవి, సుగుణ, సునీత పాల్గొన్నారు.

ఎల్కతుర్తి:

భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్కతుర్తి మండల సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, మంజూరు చేయాలని ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి ఊట్కూరి రాములు మాట్లాడుతూ, పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లకు రూ.5 లక్షలు రూపాయలు మంజూరు చేయాలని, పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలన్నీ అమలు చేయాలని, లేని పక్షంలో జూలై 26న కలెక్టర్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో, ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మను, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కామర వెంకటరమణ, మర్రి శ్రీనివాస్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు తొండమండయ్య, నిమ్మల మనోహర్, మర్రి విజయ్, గడ్డం రాజనర్సు, సూర మొగిలి, వేముల కుమారస్వామి, పిన్ రెడ్డి, మోహన్ రెడ్డి, పట్నం స్వామి, పి.అశోక్ రావు, ఎం.మల్లయ్య, కర్రె రాజు, జూపాక రవీందర్, గడ్డం లలిత, మేకల విజయ,పాటి సావిత్రి, తండా రాధిక, తదితరులు పాల్గొన్నారు.

దామెర:

అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం దామర మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటవాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అమ్మి సాంబయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మద్దెల ఎల్లేష్ మాట్లాడారు. దామెర మండలంలో నిలువ నీడలేని సెంటు భూమిలేని నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఓబులాపూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము 6 గ్యారంటీ లలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారందరికీ వర్తింపజేసి ఇండ్ల పట్టాలు ఇచ్చి పక్కా గహాలు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముద్దునూరి అశోక్ స్టాలిన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొట్టేపాక రవి, మాలోతు శంకర్, చంద్రయ్య, ఎల్.రమ, ఐలయ్య, సుజాత భూ పోరాట నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల హామీలను వెంటనే అమలు చేయాలి

బీసీ-డీ నుండి బీసీ-ఏలోకి మార్చాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏకి మారుస్తానని ఇచ్చినా హామీని వెంటనే అమలు చేయాలని జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ముదిరాజ్‌ల ర్యాలీని నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ సదానందంకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి హయాంలో ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ కి మార్చారని, దానిని కొందరు కోర్టు స్టే ఆర్డర్ తీసుకొని రావడంతో ఇప్పటివరకు పెండింగ్‌లోఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సందర్భంగా కోరారు. ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి మార్చాలని జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేందర్, పెసరు రమేష్, మత్స్యశాఖ నాయకులు కార్మికులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన డ్రాగన్ ఫ్రూట్ రైతు


నవతెలంగాణ-సుబేదారి



కలెక్టర్ ప్రావీణ్యను డ్రాగన్ ఫ్రూట్ రైతు మహ్మద్ రంజాన్ మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం ఈ జీఎస్ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దామెర మండలం సీతరాంపూర్ గ్రామ రైతు డ్రాగెన్ ఫ్రూట్, పండించి దిగుమతి విజవంతం అయినందున సంతోషంగా డీఆర్‌డీఎ నాగ పద్మజను, పంట దిగుబడి చేసిన రైతు మహ్మద్ రంజాన్, మండల సిబ్బంది అదనపు కలెక్టర్ రాధికా గుప్తాను కలిసారు. ఈ సందర్భంగా అధికారులు రైతును, మండల సిబ్బంది ని అభినంధించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి..

నవతెలంగాణ- ఆత్మకూరు



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడ్ జంక్షన్ వద్ద జరిగింది. ఆత్మకూర్ సిఐ ఆర్ సంతోష్ కుమార్ కథనం ప్రకారం ఆత్మకూర్ మండలం గడెప్పాడ్ కు చెందిన బలభద్ర దినేష్- భవానీ దంపతులు బాబు తో కలిసి వరంగల్‌కు వెళ్లి తిరిగి గ్రామానికి వచ్చే క్రమంలో గుడెప్పాడ్ జంక్షన్ వద్ద వరంగల్ నుండి అతివేగంగా వచ్చిన లారీ దినేష్ బైక్ ను వెనుక నుండి ఢీ కొనగా భవానీ(23) అక్కడికక్కడే మృతి చెందింది. అమె భర్త దినేష్, బాబుకు స్వల్ప గాయాలయ్యాయని సీఐ తెలిపారు. మృతురాలి భర్త బలబద్ర దినేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సంతోష్ తెలిపారు.

ఏఎల్‌ఓ రాజకుమారి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వరంగల్-1సర్కిల్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా ఆర్.రాజకుమారి పదవి బాధ్యతలు స్వీకరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శనివారం జులై 20, 2024
www.navatelangana.com

మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే జనరల్ సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 21న భూపాలపల్లి నియోజకవర్గ పర్యటనకు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య రానున్నారని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యా లయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని వివరించారు. అనంతరం గణపురం మండలంలోని గాంధీనగర్, మైలారం గ్రామాల శివారులోని గుట్టలల్లో సుమారు 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తా రని, అనంతరం అక్కడ జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించే భూపాలపల్లి జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్‌లో మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో...

జోరు వాన...

- స్తంభించిన జనజీవనం
- ఉప్పొంగిన వాగులు, వంకలు
- అలుగు వాగులో కొట్టుకుపోయిన మినీ ట్రాలీ వాహనం
- అటవీ గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం
- లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతుండటంతో పాటు అల్పపీడన ప్రభావంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం రాత్రి, శుక్రవారం ఎడతెరిపిలేకుండా జోరువాన కురిసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించి పోయింది. పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లు తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధానంగా మంథని నియోజకవర్గం కాటారం, మహాముత్తారం, మండలాల్లోని అటవీ గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహాముత్తారంలోని పెద్దవాగు ఉప్పొంగడంతో 12గ్రామాలకు రవాణా స్థంభించింది. కాటారం మండలంలో పోతులవాయి, దామెరకుంట, దంతలపల్లిలో పెద్దవాగు ఉదతంగాప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలునిలిచిపోయాయి. కాటారం మండలంలోని దామరకుంట గుండ్రాత్‌పల్లి గ్రామాల మధ్యనున్న అలుగు వాగులో ప్రవాహానికి శుక్రవారం ఓ మినీ వాహనం కొట్టుకు పోగా డ్రైవర్ సురక్షితంగా బయటకు వచ్చాడు.



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అలుగు వాగు భారీ వర్షం నీటితో వాగు ప్రవహిస్తుంది. దీనిని గమనించని వాహన డ్రైవర్ దామరకుంట నుంచి అన్నారం వెళ్తూ వాగు దాటే క్రమంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వాగు ఉధృతి పెరగడంతో వాహనం నీటిలో కొట్టుకుపోగా డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ట్రాలీపైకి ఎక్కి ఆర్తనాదాలు పెట్టడంతో స్థానిక ప్రజలు గమనించి తాళ్ల సహాయంతో డ్రైవర్‌ను కాపాడారు. గణపురం మండలంలోని వెళ్తుర్లపల్లి కొండా



పురం మధ్యలో ఉన్న మోరంచవాగు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి ఒక్కసారిగా మోరంచ ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 15 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి దూరమయ్యారు. ఇదిలా ఉంటే భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఓపెన్ కాస్ట్ గనుల్లోకి నీరు చేరడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. మహదేవపూర్ మండలంలోని సెంటర్‌పల్లి వాగు ఉధృతంగా రావడంతో అన్నారం సెంటర్‌పెల్లి మధ్య, అలాగే మహాముత్తారం మం డలం కేశవాపూర్, దౌతుపల్లి వాగులు ఉధతంగా రావడంతో కాటారం నుండి మహాముత్తారం, బోర్ల గూడెం, సింగారం వరకు రాకపోకలు నిలిచిపోయాయి. మహదేవ్‌పూర్ మండ లంలోని బొమ్మాపూరు శివారు కోతకు గురైన మందిరం చెరువు కట్ట, బొమ్మపూర్ యస్.సి కాలనీలోని దూదేకుల ఒర్రె, ప్రాథమిక పాఠశాల, గ్రామపంచాయితీ భవనం, పె ద్దంపేట వాగు వరద ఉధతిని శుక్రవారం జిల్లా కలెక్టర్ రా హుల్ శర్మ పరిశీలించారు. బొమ్మపూరు శివారు మందిరం చెరువు వర్షం కారణంగా నిండి మత్తడి పోస్తుందని, చెరువు కట్ట కోతకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు తెలు పగా వెంటనే చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి పటిష్టం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా మండలంలోని మల్లారం పెద్దవాగును కాటారం తహసీల్దార్ నాగరాజు పరిశీలించి పలు సూచనలు చేశారు.

భూపాలపల్లి జిల్లాలో 765.8 మి.మీ వర్షపాతం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 765.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మహదేవపూర్ 94.8 మి.మీ , పలిమెల 44.6 మి.మీ, ముత్తారం 106.8 మి.మీ, కాటారం 141.8 మి.మీ, మల్హర్ 88.8 మి.మీ, చిట్యాల 54.6 మి.మీ, టేకుమట్ల 45.4 మి..మీ, మొగుళ్లపల్లి 56.6 మి.మీ, రేగొండ 36.4 మి.మీ, గణపురం 40.6మి.మీ, భూపాలపల్లి 55.6మి.మీలుగా నమోదైనట్లు పేర్కొన్నారు.

కాళేశ్వరం వద్ద పెరుగుతున్న గోదావరి

- 9 అడుగుల వరకు చేరిన నీరు
- మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత





నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి మట్టం పెరుగుతోంది. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ఇటు గోదావరి అటు ప్రాణహిత నది రావడంతో కాళేశ్వరం వద్ద శుక్రవారం సాయంత్రం వరకు 9 అడుగుల వరకు నీరు చేరుకుందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. కాగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల రెవెన్యూ అధికారి రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సూచించారు. సంబంధిత గ్రామ కార్య దర్శులు లోతట్టు ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆవులు, మేకలు, గొర్రెలు గోదావరి పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లకుండా చూడాలని అన్నారు. పూరి గుడిసెలు, తడిసిన గోడలు ఉన్న ఇంటిలో నివాసం ఉండకూడదని అన్నారు. వారిని సురక్ష ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

ఔట్ ఫ్లో 3,10,080 క్యూసెక్కులు



మహదేవపూర్ మండలం మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద మూడు రోజులుగా భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. దీంతో బ్యారేజీకి 3,10,080 క్యూసెక్కుల నీరు రాగా జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచన మేరకు అన్ని 85 గేట్లు ఎత్తి ఉంచారు. దీంతో అదేస్థాయిలో వరదను దిగువకు వదులుతున్నారు. వరద రావ డంతో తాత్కాలిక పనుల కోసం తెచ్చిన యంత్రాలు, సామగ్రిని తరలించారు. ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని డీఈ సురేష్ వెల్లడించారు. మేడిగడ్డకు దిగువనున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

కూలిన ఇంటి గోడలు

మహదేవపూర్ మండలం అన్నారం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మాదారి నరసమ్మ, పెద్ద లచ్చయ్య ఇంటి గోడలు గురువారం రాత్రి కురిసిన వర్షానికి కూలాయి. ఇల్లు శిథిలావస్థలో ఉండడంతో వారిని పునరావాసకేంద్రానికి తరలివెళ్లాలని కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, పంచాయతీ కార్యదర్శి మంజురుద్దీన్, ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం మహదేవ్ పూర్ మండలంలోని బొమ్మాపూరు శివారు కోతకు గురైన మందిరం చెరువు కట్ట, బొమ్మపూర్ యస్.సి కాలనీలోని దూదేకుల ఒర్రె, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం, పెద్దంపేట వాగు వరద ఉధృతిని పరిశీలించారు. బొమ్మపూరు శివారు మందిరం చెరువు వర్షం కారణంగా నిండి మత్తడి పోస్తుందని, చెరువు కట్ట కోతకు గురయ్యే అవకాశం ఉందని మాజీ సర్పంచి రవీందర్ రెడ్డి మాజీ చెరువు చైర్మన్ చిన్నాన్న రైతులు తెలిపారు. వెంటనే చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి పటిష్టం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశం చారు. బొమ్మపూర్ ఎస్సీ కాలనీ వద్ద దూదేకుల ఒర్రె కల్వర్టును పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఒర్రెకాలువ లోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించి నీరు వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్కడే ఉన్న ప్రాథమిక పాఠశాలను, గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించి నాలుగవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం అంబటి పల్లి శివారు లోని పెద్దంపేట వాగు బ్రిడ్జిని, వాగు వరద ప్రవాహాన్ని పరిశీ లించారు. చెరువులు, కుంటలపై నిరంతర నిఘా ఉంచాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ప్రతి విషయం పై అప్రమత్తతతో వ్యవహరిస్తూ ఏదైనా సమస్య ఉంటే సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు పొంగి పొర్లే వాగులు, రహదారుల్లో ప్రయాణాలు నియంత్రించాలని సూచించారు. రానున్న 4 రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో చెరువులు కోతకు గురవకుండా పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువులు పరిశీలించాలని లోతట్టు ప్రాంతాల ప్రజల రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ముంపు తగ్గేవరకు అధికారులు అత్యంత జాగ్రత్తగా ఉంటూ పరిస్థితులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వంగిన చెట్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఇరిగేషన్ అధికారులు గ్రామ కార్యదర్శులు రాజు బీబీ సృజన్ తదితరులు పాల్గొన్నారు.

మృతికి కారకులైన ముగ్గురు అరెస్ట్

- డీఎస్పీ సంపత్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వర్ధన్నపేట మండలం రంజన్‌తండా చెందిన గుగులోతు ప్రభాకర్ (29)ను 23 ఏప్రిల్ 2024న భూపాలపల్లి మండలం గొల్ల బుద్దారం గ్రామానికి పెళ్లిచూపుల నిమిత్తం అని తీసుకొచ్చి రాంపూర్ అటవీ ప్రాంతంలో మద్యం సేవించి అతని తలపై బండరాయితో కొట్టి చంపిన విషయం విధితమే. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టగా మృతికి కారకులైన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గురువారం సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు భూపాలపల్లి సీఐ ఆదేశాలతో ఎస్సై ప్రసాద్, సిబ్బంది ఫైవ్ ఇంక్లైన్ ఆర్చ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. పర్వతగిరి మండలం సోమవారం గ్రామానికి చెందిన ముగ్గురు బానోత్ బాలాజీ, బానోత్ సిద్ధు, బానోత్ శీను ఆటో నుండి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకుని విచారించగా పథకం ప్రకారమే ప్రభాకర్‌ను హతమార్చినట్టు నేరం ఒప్పుకున్నారు. కాగా మృతుడు ప్రభాకర్ తన చెల్లెకు ఇవ్వాల్సిన 20 గుంటల భూమి ఇవ్వకుండా మృతుడి తల్లిదండ్రులను చంపుతామని బెదిరించాడు. దీంతో ప్రభాకర్‌ను చంపేందుకు ప్రభాకర్ తండ్రి నరసింహస్వామి రూ. 50వేలు ఇస్తానని అతని బావమరిది బానోత్ బాలాజీకి చెప్పాడు. బానోత్ బాలాజీ అతని కొడుకు సిద్ధు, అతని తమ్ముని కొడుకు సీను పథకం ప్రకారం ప్రభాకర్‌ను రాంపూర్ అడివి ప్రాంతంలోకి తీసుకువచ్చి హతమార్చామని నిందితులు నేరం ఒప్పుకున్నారు. దీంతో ముగ్గురిని అరెస్టు చేసి జుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు.

మహదేవపూర్‌లో డ్రగ్స్ నిర్మూళనా కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కాటారం డీఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ ఎస్సై కె పవన్‌కుమార్ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్స్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులందరూ గంజాయి, డ్రగ్స్, ఆల్కహాల్, సిగరెట్లు వంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఎవరైనా గంజాయి సేవించమని మిమ్మల్ని ప్రోత్సహిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి 'యాంటీ డ్రగ్స్ సోల్జర్'గా పని చేయాలని అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు, మహదేవపూర్ పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

'సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మహదేవపూర్ పోలిస్‌స్టేషన్ లో మహదేవపూర్ ఎస్సై కె పవన్ కుమార్‌తో కలిసి మహదేవపూర్ గ్రామానికి చెందిన ముఖ్య దుకాణదారులతో, ప్రైవేటు సంస్థల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ షాపుల ముందు, ఆయా సంస్థలలో, రోడ్ల కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా దొంగతనాలను నివారించడం సాధ్యమవుతుందని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు వాటి పని తీరుని, నిర్వహణను చూసుకోవాలని అన్నారు.

సమయపాలన పాటించాలి : డీఈఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు ప్రయివేటు పాఠశాలకు ధీటుగా నాణ్యమైన బోధన అందించాలని భూపాలపల్లి డీఈఓ రాజేందర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్, చిగురుపల్లిలో ప్రాథమిక పాఠశాల, దుబ్బపేటలోని కస్తూర్బా ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల రోజువారీ హాజరు రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యార్థుల పఠన సామర్థ్యం తదితర అంశాలపై తనిఖీలు చేపట్టి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి లక్ష్మణ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జీఎస్సార్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతు రుణమాఫీ దేశానికే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ అని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రైతు రుణమాఫీ నిధుల విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ సింగరేణి ఏరియా ఆస్పత్రి నుండి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కాంగ్రెస్ నేతలతో పెద్ద సంఖ్యలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని స్వయంగా ఎడ్ల బండి నడిపి, అనంతరం ట్రాక్టర్ నడుపుతూ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అంబేద్కర్



సెంటర్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీతో దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు ఊబిలోకి నెట్టిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆరోపించారు. కష్టకాలంలో ఉండి కూడా రైతు రుణమాఫీ కోసం సీఎం రేవంత్‌రెడ్డి



అహర్నిశలు కష్టపడి పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, రామినేని రవీందర్, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, గండ్ర సత్తిరెడ్డి, పులి తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజల రవీందర్, కురుమిళ్ళ రజిత శ్రీనివాస్, పిల్లలమర్రి శారద నారాయణ, చల్ల రేణుక, సజ్జనపు స్వామి, తొట్ల సంపత్, యూత్ నాయకులు మహేందర్ రంజిత్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-మహదేవపూర్

కేజీబీవీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలో ని కేజీబీవీ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హాస్టల్‌లో 140 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి అనుగునంగా మౌలిక సదుపాయాలు లేవని, దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సరిపడా వాష్ రూమ్స్, ల్యాబ్ సౌకర్యం లేదని, బోరు మర్మతులు చేపట్టలేదని, డైనింగ్ హాల్ లేదని, హాస్టల్ చుట్టూ కాంపౌండ్ లేదని, మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని శుక్రవారం డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి పరిశీలించారు. వర్షాకాలం సీజన్‌లో ప్రజలు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీధి వీధికి తిరిగి నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు.

పలుగులలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పీహెచ్‌సీ పరిధి పలుగుల గ్రామపంచాయతీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 53 మందిని పరీక్షించి వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారిని డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ గ్రామంలో శానిటేషన్ పరిశీలించి ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. టైర్స్, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు తదితర వాటివి ఉంటే నీరు నిలిచి దోమలు వృద్ధిచెంది మలేరియా, డెంగీ, మెదడు వాపు, చికెన్ గున్యా తదితరవి ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది, పీహెచ్ ఎస్ విజయ, హెవీ సమ్ము, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఎల్‌టీ శ్రీనివాస్, ఏఎన్ఎం విజయ, ఆశ వర్కర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ ఆశాజ్యోతి



నవతెలంగాణ-టేకుమట్ల

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి అన్నారు. మండలంలోని రాఘవపూర్ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 110 మందిని పరీక్షించి, కొంతమంది రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఆలిం, హెచ్ఈ ఓ జమాలుద్దీన్, హెచ్ వి విజయ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు రాజేశ్వరి, రేణుక, ఆశా కార్యకర్తలు వరలక్ష్మీ, శ్రావణి, మానస, రాజమణి, అనిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పీజీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ పీజీ కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రారంభమై పది సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు సొంత భవనం లేదన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూనివర్సిటీ పీజీ కళాశాలకు ఎంఎస్‌డబ్ల్యూ, ఎంకాం, ఎంఏ ఇంగ్లీష్, ఎంబీఏ కోర్సులు ఉన్నప్పటికీ సొంత భవనం లేక అడ్మిషన్లు కావడం లేదన్నారు. కళాశాలలో అడ్మిషన్లు లేకపోతే పీజీ కళాశాలను తీసివేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సొంత భవనం పూర్తయ్యే లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు గదులను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఒద్దుల సాకేత్ రెడ్డి, సాయికృష్ణ, దిలీప్, అరవింద్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దామని, సమాజాన్ని కాపాడుకుందాం అని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలోని శ్రామిక భవన్‌లో జరిగిన డీవైఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గంజాయి,డ్రగ్స్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.

ముఖ్యంగా యువతలో డ్రగ్స్ వాడకం పెర గడం దురదృష్టకరమన్నారు. ఎంతో నైపుణ్యం విజ్ఞానం, వివిధ రంగాలలో శక్తిసామర్థ్యాలు ఉన్న యువత మత్తుకు బానిసలై ఆనారోగ్యపాలవుతు న్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కౌన్సిలింగ్‌లు, విద్యా సంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. విద్యాసంస్థల వద్ద ఉండే చిన్న చిన్న దుకాణదారులకు సైతం డ్రగ్, గంజాయి పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. డీవైఎఫ్ఐ కూడా బాధ్యతగా యువతలో,ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అవగావాన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా యువజనులు, విద్యా ర్థులు, మేధావులు, ప్రజలు భాగస్వామ్యమై గంజాయి, డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్, అధ్యక్షుడు భూక్య నవీన్, జిల్లా కమిటీ సభ్యురాలు జ్ఞానేశ్వరి, నాయకులు శ్యామ్, స్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం జులై 20, 2024 www.navatelangana.com

పాలకుర్తి మండలానికి రుణమాఫీ రూ.20 కోట్ల 80 లక్షలు రైతుల ఖాతాల్లో జమ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత రైతు రుణమాఫీలో మండలంలోని 3915 మంది రైతుల ఖాతాల్లో 20 కోట్ల 80 లక్షలు జమ అయ్యాయి. ఈనెల 18న రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం బ్యాంకు అధికారులు రైతుల ఖాతాల్లో రుణమాఫీ సొమ్మును జమ చేశారు. మండల కేంద్రంలో గల కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంకు పరిధిలోగల గ్రామాల్లో 1155 మంది రైతుల ఖాతాల్లో 6 కోట్ల 92 లక్షలు, పంజాబ్ నేషనల్ బ్యాంకులో 1185 మంది రైతుల ఖాతాల్లో 6 కోట్ల 6 లక్షలు, పాలకుర్తి సొసైటీ పరిధిలోని గ్రామాల్లో 1065 మంది రైతుల ఖాతాలో ఐదు కోట్ల 16 లక్షల 17 వేలు, తొర్రూరు సొసైటీ పరిధిలోని గ్రామాల్లో 304 మంది రైతుల ఖాతాల్లో 1 కోటి 15 లక్షల 50 వేలు, మండలంలోని వావిలాల గ్రామం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామీణ వికాస్ బ్యాంక్ పరిధిలో ఉండగా రైతు రుణమాఫీలో వావిలాల గ్రామానికి చెందిన సుమారు 206 మంది రైతుల ఖాతాల్లో కోటి 50 లక్షల రూపాయలు జమ అయ్యాయని ఆయా బ్యాంకుల మేనేజర్లు తెలిపారు. పంట రుణాలు రెన్యువల్ చేసుకున్న రైతుల ఖాతాల్లో రైతు రుణమాఫీ నగదు సొమ్మును జమ చేస్తామని, ఏడాది దాటిన తర్వాత కూడా రెన్యువల్ చేసుకొని రైతులకు రెన్యువల్ చేసి వారి ఖాతాల్లో రైతు రుణమాఫీ సొమ్మును జమ చేస్తామని బ్యాంకు అధికారులు తెలిపారు.

పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచాలి కలెక్టర్

నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యా యులు నిబద్ధత పనిచేస్తూ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పాకాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికత్యానికి చేశారు. అనంతరం మండల కేంద్రంలోని టీఎస్ రెసిడెన్షియల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతో పాటు రేషన్ షాపులను అంగన్వాడి సెంటర్లతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వివిధ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కషి చేయాలి అన్నారు. వీధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వనమోత్సవం సందర్భంగా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

వనమాస కార్యక్రమాన్ని పుంస్కరించుకొని మండలంలోని రేగుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన రెండు లక్షల



రుణమాఫీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేయడం జరిగిందని ఏదైనా ప్రజలకు సేవ చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జిల్లా కార్యదర్శిగా సుంచు విజేందర్, అధ్యక్షుడిగా రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ





సీఐటీయూ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా నూతన కార్యదర్శిగా సుంచు విజేందర్, జిల్లా అధ్యక్షులుగా రాపర్తి రాజు జిల్లా ఉపాధ్యక్షుడుగా బొట్ల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్మికులకు అందుబాటులో ఉంటూ కార్మికుల సమస్యలపై స్పందిస్తూ కార్మిక హక్కుల్ని కాపాడడం కోసం కృషి చేస్తానన్నారు.

మహిళల సంఘాలను సందర్శించిన రాష్ట్రాల బృందం

సంఘాల పనితీరు అద్భుతం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మహిళల సంఘాల పనితీరు చాలా అద్భుతంగా ఉందని ఇతర రాష్ట్రాల అధికారుల బందం కితాబిచ్చారు. శుక్రవారం మండలం లోని సరస్వతి, లక్ష్మి,సంతోషిమాత గ్రామైక్య సంఘాల , శుబాంజలి మండల సమాఖ్య సమావేశానికి ఏపీఎంఎస్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల అధికారుల బందం సందర్శించడం జరిగింది, సభ్యులు సంఘాల ఆర్థిక లావాదేవీల నిర్వహణ, సంఘం నుండి ఆదాయ అభివది కార్యక్రమాలు, సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి సభ్యులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా డీఆర్డీవో మొగిలప్ప మాట్లాడుతూ ఇక్కడ సంఘాల పని తీరు ఆదర్శణీయంగా ఉందని అందుకే వివిధ రాష్ట్రాల నుండి అధ్యయన బందాలు వస్తున్నాయని సభ్యులు ఆదాయ అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు, డి.పి.యం. సమ్మక్క, ఏపీఎంఎస్ అధికారి శ్రీనివాస్, ఏపీఎం శంకరయ్య, సీ.సీ.లు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్, శ్రీమతి, మల్లేశ్, శ్రీధర్ వి.ఓ.ఏ.లు తహర బేగం, స్వాతి, పద్మ మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్య, కోశాధికారి అరుణ, లత, వి.ఓ. అధ్యక్షులు ,సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

అక్రమంగా విద్యార్థి నాయకుల అరెస్టు

ఖండించిన బీఆర్ఎస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ, జాబ్ క్యాలెండర్ పై జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రశ్నించినందుకు గాను నిరుద్యోగులందరూ టీఎస్పీఎస్సీ ముట్టడి, మహా ధర్నా నిర్వహిస్తున్నందుకు గాను అక్రమంగా విద్యార్థి నాయకుడు మబ్బు కరుణాకర్ అక్రమ అరెస్టు ను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వాగని శ్రీనివాస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఈ సందర్భంగా లింగాలఘణపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బస్వాగని శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తే ఈ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థి నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, గ్రూప్ 2 గ్రూప్ 3 పెంచాలని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు, ఇలాంటి అరెస్టులకు భయపడబోమని హెచ్చరించారు రానున్న రోజుల్లో నిత్యం నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాలఘపురం గ్రామశాఖ అధ్యక్షులు కేమిడి యాదరి ,ఉడుగుల భాగ్యలక్ష్మి, కెల్లపు లక్ష్మినారాయణ, గట్టగల్ల శ్రీహరి,లింగాల వెంకటేష్, దండిగ మహేష్, బెజ్జం చంద్రయ్య, చల్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాస్విక్ ఫౌండేషన్ సభ్యులలకు ఇన్స్పైరింగ్ యూత్ ఆఫ్ ఇండియా అవార్డుల ప్రధానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగాం జిల్లాకి చెందిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, వైస్ ఛైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి మరియు ఉప్పలాంచి హేమంత్ వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో చేస్తున్న సేవలను గుర్తించి ఢిల్లీకి చెందిన లినేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్‌లి అత్యంత ప్రతిష్టాత్మకమైన లిఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియాలి అవార్డ్స్ నీ ఈరోజు డిల్లీ లోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా అందించారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మెన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపారు.అనంతరం వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు వరించడం ఆనందంగా ఉందని దీనితో సమాజంపట్ల మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ బాధ్యతగల ఈ దేశ పౌరులుగా ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితంలో పదిశాతం సమయాన్ని గాని,పదిశాతం సంపదని గాని సమాజ శ్రేయస్సుకై వెచ్చించాలని పిలుపునిచ్చారు.



అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆరు మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్, 2018పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజలతో మమేకం కావాలని తెలిపారు.ప్రతి బుధవారం అంగన్వాడీల సందర్శనప్రతి బుధవారం పంచాయతీ కార్యదర్శులు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారుల వయసు తగ్గ ఎత్తు, బరువు కొలతలను, కేంద్రాలకు వచ్చే పప్పు, గుడ్లు (150 గ్రా.) తదితర ఆహార సరకుల నాణ్యతా ప్రమాణాలు, గుడ్ల పరిమాణం, వంట చేసే పాత్రలను, వంటలను రుచి చూడాలని, అంగన్వాడీల పరిశుభ్రతను, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించాలని సూచించారు. ప్రతి గురువారం పాఠశాలల తనిఖీప్రతి గురువారం మండల ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీయాలని, విద్యార్థులకు అందించే ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్న విధానాన్ని, వంట గదిలో పరిశుభ్రత చర్యలు పాటించే విధానాన్ని, సరకుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యార్థుల అటెండెన్స్, తదితర వాటిని తనిఖీ చేయాలని, విద్యార్థులు చేతుల శుభ్రత పాటించాలని, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారితో మమేకమై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ బడికి రావాలని, ఎవరైనా విద్యార్థి పాఠశాలకు హాజరు కాకపోతే వారి తల్లిదండ్రులతో మాట్లాడి, బడికి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి మంగళవారం డ్రై డే నిర్వహించాలి గ్రామ పంచాయతీలలో ప్రతి మంగళవారం డ్రై డే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందులో భాగంగా డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా రోడ్లు, డ్రైనేజీ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో శానిటేషన్ అమలు విధానాన్ని రూపొందించుకోవాలని, వానాకాలం దష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎక్స్టెన్సివ్ డ్రై డే కార్యక్రమాల ద్వారా నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గ్రామాల వారీగా నివేదికలను సమర్పించాలని, పంచాయితీల్లోని ప్రతి ఇంటికీ ర్యాలీగా వెళ్లి, నీటి నిల్వలు లేకుండా దోమల నివారణకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి శుక్రవారం మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీలలో మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే కార్యక్రమం నిర్వహించాలని, మాన్సూన్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా అర్హులైన మహిళలను గుర్తించి, పాడి, కోళ్ళ, మీ-సేవ, సోలార్ యూనిట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల అమలును విస్తతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, వారు అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు చేసుకునే దరఖాస్తులలో లోపాలను సవరించేందుకు ప్రజాపాలన సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో పొరపాట్ల ను సరిచేసేందుకు ఈ ప్రజాపాలన సేవా కేంద్రం ఉపయోగ పడుతుందన్నారు.జిల్లా కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం లోను, మున్సిపాలిటీ కార్యాలయం లలో ఏర్పాటు చేశామని, ప్రజలకు మరింత చేరువగా సేవల అందించాలని ఉద్దేశ్యం తో కలెక్టరేట్ లో కూడా ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని... ప్రజలు వినియోగించుకోవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రవీందర్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈ.డి.ఎం.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూల స్పందన..

అర్చకుల బదిలీలను రద్దు చేస్తున్నామని స్పష్టీకరణ

రాష్ట్ర అర్చక, ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ అన్నారు. శుక్రవారం హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి ని అర్చక ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాన్ని, శేష వస్త్రాలను అందించి, శాలువాతో సత్కరించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం డివిఆర్ శర్మ మాట్లాడుతూ దేవాలయ వ్యవస్థకు పునాదులు అర్చకులేనని, అర్చకుల బదిలీలను రద్దు చేస్తున్నామని సీఎం తెలిపారని వివరించారు. తెలంగాణలో ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులను బదిలీ చేయరాదని విన్నవించుకున్నామని తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖలో ఐదు సంవత్సరాలకు పైబడి పనిచేస్తున్న అర్చక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరామన్నారు. ఒకే శాఖ ఒకే విధానంలో అర్చక ఉద్యోగులకు ఏ ఏ ఎఫ్ ద్వారా వేతనాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించుకున్నామని తెలిపారు. 65 సంవత్సరాలు సేవలందించిన అర్చకులకు, 61 సంవత్సరం సేవలందించిన సిబ్బందికి పదవి విరమణ సందర్భంగా రెండు లక్షలు మాత్రమే దేవాదాయ ధర్మాదాయ శాఖ చెల్లిస్తుందని, పదవి విరమణ



పొందిన అర్చకులకు, ఉద్యోగస్తులకు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీఎంను కోరామని తెలిపారు. దేవాదాయ శాఖ భూములను పరిరక్షించేందుకు రాష్ట్రస్థాయిలో టాస్క్ ఫోర్సు కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. దేవాదాయ శాఖలో సిబ్బందికి ఈవోలకు పదోన్నతులు కల్పించాలని, అర్చక ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్ కార్డులను అందించాలని తెలిపారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి బదిలీలను తక్షణమే రద్దు చేయాలని సీఎం సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి శేషాద్రికి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దేవాదాయ శాఖలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు దష్టి పెడతామని భరోసా ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ జనరల్ సెక్రటరీ ఆనంద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి



అసెంబ్లీ బడ్జట్ సమావేశాలలో కార్మికులకు పెద్దపీట వేయాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ

నవతెలంగాణ-జనగామ

కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ పాల్గొని మాట్లాడారు. మూడోసారి దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రైవేటుకరణను మరింత వేగవంతం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని బిజెపి ప్రకటించిందని, సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ వేలానికి పూనుకున్నదని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పార్లమెంట్లో ఆమోదించుకున్న 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలన్నారు. అలాగే ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలోనే పయనిస్తున్నదని అని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలనే అవలంభిస్తున్నదని అన్నారు.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గి 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లలో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓలను విడుదల చేసింది. కానీ ఆ జీఓలలో ఒక్క పైసా కూడా వేతనం పెంచలేదని,మోడీ ప్రభుత్వం జారీచేసిన ఆదేశాలు కార్మికుల కు నష్టదాయకమని,అన్నారు. ఈనెల 24 నుండి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు ఆదుకునే విధంగా ప్రభుత్వం కార్మికులకు పెద్దపీట వేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా కోశాధికారి సుంచు విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు అన్యబోయిన రాజు సహాయ కార్యదర్శి కోడెపాక యకయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, గాడి సుభాషిణి, మల్లేష్ రాజ్, నాగరాజు, సుధాకర్, రేవతి, ప్రశాంతి, వాసవి మసిరాజు, రాంచంద్రం,శ్రీను,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ సొసైటీలకు రూ.20 లక్షల రుణ సౌకర్యం కల్పించాలి

మండల, జిల్లా కేంద్రాల్లో చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలి

మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పు పద్మ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో ఉన్న మత్స్య కార్మిక సంఘం మహిళ సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రుణ సౌకర్యం కల్పించాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమైక్య జిల్లా చైర్మన్ కొప్పు పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పంపర మల్లేశం అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి కొప్పు పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 600 మత్స్య మహిళా సొసైటీలు ఉన్నాయని, ప్రతి ఒక్క సొసైటీకి 20 లక్షల రూపాయల రుణ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం దష్టి పెట్టాలని కోరారు. చేపలు సమాజానికి పౌష్టికమైన ఆహారమని, ఆహారాన్ని సమాజానికి అందించడంలో మత్స్య మహిళలు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. మత్స్య మహిళలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లపైనే చేపల అమ్మకం జరుగుతుందని, రోడ్లపైన అమ్మడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని, రాష్ట్రంలో జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రంలో అధునాతనమైన హెూల్ సేల్, రిటైల్ చేపల మార్కెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేపలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి 5000 పెన్షన్ ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజనం, హాస్టల్ గురుకుల పాఠశాలలో పౌష్టిక ఆహారమైన చేపల వంటకాలను విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మత్స్య



మహిళలు చేపల అమ్మకం చేసుకుంటూ వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారని, వారి రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న మత్స్య మహిళల చైతన్యం కోసం జిల్లాల వారీగా సదస్సులు నిర్వహిస్తున్నామని, మొదటిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ గ్రామం పాలకుర్తిలో ఆగస్టు 12న జనగామ జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు మత్స్యకార మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ తరాల చంద్రబాబు, సంఘం సీనియర్ నాయకులు నీరటి చంద్రయ్య, మత్స్య మహిళా సంఘాల నాయకురాలు ఊదరి మంజుల, పిట్టల స్వరూప, పిట్టల లక్ష్మి, నాగజ్యోతి, యాదలక్ష్మి, సంఘం ఉపాధ్యక్షులు చొప్పరి బిక్షపతి, సహాయ కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్, దండు కుమార్, అన్నెపు ప్రభాకర్, జోడు యకయ్య, దాసరి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపాటానికి క్షీరాభిషేకం...

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలకేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీలు క్షీరాభిషేకం చేశారు. మంత్రివర్గ సమావేశంలో ముఖ్య మంత్రి ఆర్ఎంపీలకు గుర్తింపు, సర్టిఫికెట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా చేశారు.. ఈకార్యక్రమంలో భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంతన రమేష్, ఏఎం కృష్ణ, గాలి కృష్ణ, ఉమాకాంతం, జనార్దన్, చక్రపాణి, లక్ష్మీనారాయణ, కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-దేవరుప్పుల

గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని ఎంపిడిఓ కార్యాలయంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు బస్వ రాంచంద్రు ఆధ్వర్యంలో ఎంపిడిఓ లక్ష్మీ నారాయణను సీఐటీయూ మండల నాయకులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని,ఐదు లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని,పంచాయితీ కార్మికులకు ఇచ్చేదే అతి తక్కువ వేతనాలు అవి కూడా నెలల తరబడి ఇవ్వకపోవడంతో కార్మికుల కుంటుబాలపై ఆర్థిక భారం పడి అప్పుల పాలై చివరికి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు .తక్షనమే వేతనాలు చెల్లించాలని,గ్రామ పంచాయితీ సిబ్బందికీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు చేయాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని,తదితర సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గల చూపగలరని,రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలతో పాటు ఇతర కార్మిక సంఘాలను ఐక్యం చేసుకొని రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు కూడా వెళ్తామని,సమ్మె కాలంలో ఏర్పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వినతి పత్రంలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు వెంకట్ రెడ్డి,ఉప్పలయ్య, పరమేశ్,రమేష్,అశోక్,యాదగిరి,వెంకన్న,అంజయ్య,నర్సింహా, పరుషరాములు,తదితరులు పాల్గొన్నారు.

జంగాకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులయిన జంగా రాఘవ రెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో ఉస్మానియా జేఏసీ నేత ఇప్ప పథ్వి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు తాళ్ళపెల్లి వేణు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం ద్వారా రైతు పక్షపాత ప్రభుత్వం అని నిరూపించుకున్నదని,త్వరలోనే మరిన్ని పథకాలు అమలు అవుతాయని,మరో ఇరవై ఏండ్ల వరకు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని జంగా రాఘవ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంగరి రాములు,జోగు నర్సయ్య,బత్తిని భాస్కర్,రాపాక లక్ష్మణ్,తదితరులున్నారు.

సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే భోజన వసతి విషయాల్లో నాణ్యత పాటించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగని సుమ అన్నారు. జనగామ జిల్లా పరిధిలోని చౌడరం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల/ కళాశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించి విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. పరిశుభ్రమైన నీరు సరఫరా చేయకపోవడంతో విద్యార్థులకు స్కిన్ ఎలర్జీ వస్తుందన్నారు. హాస్టల్లో మరుగుదొడ్ల నిర్వహణ పూర్తి అధ్వానంగా ఉందన్నారు. దుర్వాసనతో పరిసర ప్రాంతాలు కంపబడుతున్నాయన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు మంచినీటి సరఫరా మరుగుదొడ్ల నిర్వహణ తదితర కార్యక్ర మాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి పరిస్థితులను జిల్లా విద్యాధికారి సందర్శించి పరిశీలించాలని ఆమె కోరారు. హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే విద్యార్థులను సమీకరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆర్య, మోహన్, శిరీష తది తరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-నర్మెట్ట

తెలంగాణ రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందిని రాష్ట్ర ఓబిసి సెల్ కార్యదర్శి పరిదుల యాదయ్య అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలం లోని మచ్చు పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో కొమరవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య జయరాం నర్మేట మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాజకుమార్ మండల నాయకులు గొల్లపల్లి బాలచందర్ నర్మెట మండలం సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర రాజు గౌడ్ నర్మెట్ట నాయకులు బుర్ర నరేష్ మచ్చుపహాడ్ గ్రామ యూత్అధ్యక్షుడు కాసు కనకరాజు మచ్చుపహాడ్ గ్రామ మహిళా అధ్యక్షురాలు కొంపెల్లి భవాని మచ్చు పహాడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోతుక్కూరి లక్ష్మయ్య సీనియర్ నాయకులు గొల్లపల్లి అంజయ్య బైరగోని చంద్రయ్య కాసు చంద్రయ్య వస్పరి ఎల్లయ్య గొల్లపల్లి కొమురెల్లి సంకటి కరుణాకర్ కొంపల్లి వెంకటనర్సు చింతకింది యాదమ్మ ఇనుగాల మానస కొంపల్లి దయాకర్, నానావత్ రాజ్ కుమార్ కొంపెల్లి రఘు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-మహబూబాబాద్

గుడుంబా తయారీని సమూలంగా నిర్మూలించాలనే ఉద్దేశంతో శుక్రవారం తెల్లవారుజాము నుండి మహబూబాబాద్ జిల్లా పోలీసులు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు సిబ్బంది కలిపి దాదాపు 130మంది గుడుంబా తయారీ, విక్రయదారులపై శుక్రవారం దాడులు నిర్వహించారు. సంబంధిత వివరాలు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్‌కేకన్ వెల్లడించారు. జిల్లా పరిధిలో మొత్తం 273 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 187 కేజీలు, 5640 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 32 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేస్తే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం గ్రామస్థులకు గుడుంబా వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠిన శిక్షల గురించి అవగాహన కల్పించారు. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసినా, అమ్మినా వెంటనే పోలీసులకు తెలపాలని ఎస్పీ కోరారు.

గూడూరు : మండలంలోని చిన్న ఎల్లాపురం, కారంపొడి తండాలలో శుక్రవారం గూడూరు ఎస్సై నగేష్ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి సుమారు 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల గుడంబాను సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోద చేసినట్టు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్య కార్మికులకు అండగా ప్రభుత్వం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్



నవతెలంగాణ- మరిపెడ

గత అసెంబ్లీ ఎన్నికల్లో మత్స్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద రామచంద్రనాయక్‌కు మత్స్య కార్మికులు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు పోతున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ లక్షల కోట్ల రూపాయలు అవినీతి చేయటం వల్ల ఏ శాఖలో కూడా బడ్జెట్ లేకుండా పోయిందన్నారు. గత ఎన్నికల సందర్భంగా మత్స్య కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. రైతు రుణమాఫీ కోసం రూ.30వేల కోట్లు కేటాయించి వారి కష్టాలను తీర్చడానికి సీఎం కృషి చేస్తున్నారని అన్నారు. మత్స్య కార్మికులను ఆదుకోవడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ప్రతి విద్యార్థి ఉన్నత ఫలితాలు సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను బతికించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పదవ తరగతిలో విద్యార్థులు ఉన్నత ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ రాందాస్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం రామారావు

నవతెలంగాణ -మరిపెడ

మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మరిపెడ ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గాలివారీగూడెం, అబ్బాయిపాలెం, తదితర గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, మంచినీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ అందుబాటులో ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు సంభవించినా స్పందించేలా గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నా సిబ్బంది, తండాలు వివిధ కాలనీలు తిరిగి ప్రజలకు మందులు పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీలక్ష్మి, కారోబార్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఏఎన్ఎం బోడ విజయ, గ్రామస్తులు ఒంటి కొమ్ము దేవేందర్ రెడ్డి, జిన్నా లచ్చయ్య, ఆశా కార్యకర్తలు, రహేళ, మాధవి ఉన్నారు.

మొక్కలు భవిష్యత్ తరాలకు భరోసా

నవతెలంగాణ- దంతాలపల్లి

మొక్కలు నాటడం అంటే భవిష్యత్తుతరాలకు భరోసా ఇవ్వడమేనని ఎంపీడీఓ వివేక్రం అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండలంలోని బొడ్లాడ ఆయా గ్రామాల్లో పాఠశాలలో, రోడ్డుకు ఇరువైపులా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొక్కలు నాటారు. ఆయా గ్రామాలో మొక్కల పెంపకం పనితీరును పరిశీలించారు. మండల వ్యాప్తంగా అయా గ్రామాల అంచనా ప్రకారం మొక్కలు నాటాలని కింది స్థాయి సిబ్బందికి సూచించారు.

ముత్యాలమ్మ తండాలో వైద్య శిబిరం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని తిమ్మంపేట గ్రామ శివారు ముత్యాలమ్మ తండాలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో జ్వర పీడితుల రక్త నమూనాలను సేకరించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను పర్యవేక్షించారు. రోగుల సంరక్షణ కోసం గృహ సందర్శన చేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ప్రత్యుష, కష్ణకుమారి ఏఎన్ఎం యాకమ్మ ఆశా వర్కర్స్ సునీత, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు

బదిలీ ఉపాధ్యాయురాలుకు సన్మానం

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనుబోతుల స్రవంతి అధ్యక్షతన వీడ్కోలు సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీడ్కోలు గ్రహీత మనుబోతుల స్రవంతిని సత్కరించారు. అనంతరం నూతనంగా వచ్చిన కే.చైతన్యను సన్మానించారు. కార్యక్రమంలో చిర్రగోని కిరణ్, స్రవంతి, సరిత, స్వప్న, స్వర్ణలత, యాకన్న శైలజ, సరస్వతి, కళావతి, ముక్తేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ఫొటో టెక్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఫొటో టెక్ ఆధ్వర్యంలో ఈనెల 26,27,28 తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లను స్థానిక విశ్రాంతి భవనంలో శుక్రవారం తొర్రూరు మండల అధ్యక్షులు మెరుగు కరుణాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటో ఎగ్జిబిషన్ ఫోటోగ్రాఫర్లకు నూతన టెక్నాలజీని అందించడంలో తోడ్పడుతుందని అన్నారు. మండలం నుండి అధిక సంఖ్యలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొని ఎక్స్‌పోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు సాధు సుమన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెల సురేష్, సహాయ కార్యదర్శి జలదంకి రామ్ రాజు, ఫోటోగ్రాఫర్స్ ఇటుకల రాజు, ఎండి వహీద్, మచ్చ నాగరాజు, కమ్మ గాని సుధాకర్, ఇటికల సంతోష్, పబ్బోజు రాజేష్, ఎండి నజీర్, పాశం రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

350 బెడ్లు... 450మంది పేషెంట్లు

- ఒకే బెడ్‌పై ఇద్దరికి చికిత్స....
- మహబాద్ జిల్లాలో ఇంటింటికి 'జ్వరం'

నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని రంగాల్లో వెనుకబడిన, అటవీ, గిరిజన ప్రాంతాలున్న మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ శివారు కాలనీలు, గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు విస్తరిస్తున్నాయి. ఇంటింటికీ ఓ జ్వరంపీడితుడు మంచం పట్టిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు రోగులతో కిక్కిరిసి పోతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రిలో రోజు 1500 ఓపీ నమోదవుతోంది. అలాగే జిల్లా పరిధి 20 పీహెచ్‌సీల్లోనూ జ్వరపీడితుల సంఖ్య పెరుగుతోంది. ఆస్పత్రిలో రోగులకు సరిపడా బెడ్లు లేక ఒకే బెడ్‌పై ఇద్దరిని పడుకోబెట్టి చికిత్స అందించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక ఏజెన్సీ మండలాలైన గూడూరు, బయ్యారం, కొత్తగూడ, గంగారం, గార్లలో పరిస్థితి దైన్యంగా ఉంది. వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో 85మంది వైద్యులు ఉన్నప్పటికీ రోగులకు సకాలంలో సేవలందని పరిస్థితి నెలకొంది. 330 బెడ్లు ఉండగా 450 పైగా ఇన్ పేషెంట్లు ఉన్నారు. గతంలో 500 నుంచి 600 ఓపి ఉం



డగా రెండు నెలలుగా వారి సంఖ్య 1000 నుండి 1700కు చేరింది. సోమవారం అత్యధికంగా 1627మంది ఔట్ పేషెంట్లు వచ్చారు. ఇందులో ఎక్కువ మంది జ్వరంతో బాధ పడుతున్న వారే ఉన్నారు. ఇక మందులు, ఇంజక్షన్‌ల కోసం గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యులు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ పెరిగిన రోగులతో వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు. మ హబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో జనవరి 1నుంచి నేటి వరకు 4917మంది జ్వర బాధితులకు చికిత్స అందించారు. వీరంతా వైరల్ ఫీవర్ తో మానుకోట జిజిహెచ్ ఆ స్పత్రిలో చికిత్స పొందారు. జనవరి 1 నుంచి ఇప్పటి వరకు 50 డెంగ్యూ, 23మలేరియా కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఇన్పేషెన్లుగా చేరిన వారికి రక్త మూత్ర నమూనాలు సేకరించడానికి పరీక్షలు నిర్ధారించడానికి 48 గంటల సమయం పడుతుందని రోగులు తెలుపుతున్నారు.



జీజీహెచ్ నిర్మాణంలో జాప్యం

మహబూబాబాద్ పట్టణంలో మెడికల్ కాలేజీ సమీ పంలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి జీజీహెచ్ కోసం కొత్త భవ నాన్ని నిర్మిస్తున్నారు. 2022లో హరీష్‌రావు ఆర్థిక మం త్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. 27 నెలలు పూరైన ప్పటికీ ఆస్పత్రి నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం గా మారింది. పట్టణంలో ఉన్న ఏరియా ఆస్పత్రిలో ప్రస్తుతం మెడికల్ కళాశాల ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి కొనసాగిస్తున్నారు. గదులు సరిపోక రోగులు ఇబ్బంది పడు తున్న పరిస్థితి. కొత్త ఆస్పత్రి నిర్మాణమైతే సమస్యలు తీరు తాయని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు.

ప్రయివేట్ వేట్ ఆస్పత్రిలో దోపిడీ

పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందక పోవడంతో ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ రోజు రోజుకు పెరిగిపోతోంది. జ్వరం వచ్చిందంటే రూ.3000 నుంచి రూ.30 వేలకు పైగా గుంజుతున్నారు. ఓపీ ఫీజు పోను రూ.1500 టెస్టులకు, రూ.1500 మందులకు మామూలు జ్వరానికే ఖర్చు చే యాల్సి వస్తోందని పలువురు బాధితులు పేర్కొంటున్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ల నిర్ధారణకు రక్త పరీక్షల కోసం అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి ప్రైవేట్ ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న ల్యాబ్‌లలో దోపిడీ విచ్చలవిడిగా జరుగుతోంది. టెస్ట్‌కు ఎంత వసూలు చేస్తున్నారో అనే విషయం బోర్డులో ప్రదర్శించడం లేదు. ఇప్పటికైనా ప్రయివేటు ఆస్పత్రులు నిబంధనలకనుగునంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

- ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఎల సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరీ చేయించుకుంటోందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు వీఓఏల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు చెల్లించాలని, జీఓ 58ని సవరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల్లా నాయకులు వెలిశాల సుధాకర్, గుడిబైన పవన్ లలిత, కవిత, శోభ, వీరన్న, రాణి, మంజుల సుధాకర్ శ్రీలత, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

బీజేపీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్యకర్తలు పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మానుకోటలోని పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కుమ్మరి కుంట్ల నాగన్న అధ్యక్షతన పట్టణ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులతో విస్తృత సమావేశం నిర్వహించారు. సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. ప్రజలు వాడే ప్రతి వస్తువుపై ధరలు పెంచుతోందని విమర్శించారు. సరుకుల రిటైల్ ధరలన్నీ సుమారు 50నుండి 60 శాతం పెంచిందని



అన్నారు. విద్య వైద్య ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయని అన్నారు. గృహ వినియోగ సిలిండర్ ధరలు రూ.500 నుండి రూ.1150 వరకు పెంచిన ఘనత బీజేపిదేనని విమర్శించారు. రాష్ట్రంలో అత్యధికంగా గిరిజనులు ఉన్న మానుకోట జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో ఒక్క భారీ పరిశ్రమ లేదని, విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. గిరిజన యూనివర్సిటీ, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలని, పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఇండస్ట్రియల్ పార్కు అండర్ డ్రైనేజీచ మకోట రైల్వే ఓవర్ బ్రిడ్జి, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుతోపాటు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ మతోన్మాద విధానాల ను ఎండగట్టడం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్జపు సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాంనాయక్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, రావుల రాజు, చీపిరి యాకయ్య, హేమనాయక్, గౌని వెంకన్న, చాగంటి భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, యమగాని వెంకన్న, ఎస్కే తాజ్బు, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఫెర్టిలైజర్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ బాధ్యులు ఓలం రమేష్ కోరారు. శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి జిల్లాలో యూరియా సరఫరా కొరత సమస్యల గురించి వివరించారు. యూరియా కొన్నప్పుడు అదనపు భారంగా ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు డీలర్లు భరించడం, యూరియా కంపెనీ



వారు యూరియాతో పాటు దానికి లింక్‌గా ఇతర ఉత్పత్తులు డీలర్లకు అంటకట్టడం సరికాదన్నారు. జిల్లా సొసైటీలకు మాత్రం ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. సొసైటీ లకు యూరియా ఎలాంటి లింక్ లేకుండా ఇవ్వడం, వారిపై పడే భారం కూడా డీలర్లపై వేయడం ఏంటని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వోలం రమేష్, కో - కన్వీనర్ వెంశెట్టి సోమయ్య, పాండురంగ, వొలం వీరభద్రం, చంద్రయ్య, వెంకన్న, వీరన్న, దినేష్, వినయ్ , వక్కల శ్రీను, జ్ఞానేశ్వర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-బయ్యారం

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వద్ద రుణమాఫీ అయిన రైతుల సమక్షంలో క్షీరాభిషేకం చేశారు. సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. అనంతరం సీఎం, ఉప ముఖ్యమంత్రితోపాటు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల



ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, ఎంపీటీసీలు తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి, నాయకులు నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దాట్లలో రుణమాఫీ సంబురాలు.

దంతాలపల్లి : రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో 2లక్షల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా దాట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



శుక్రవారం రచ్చబండ వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దాట్ల రెవెన్యూ పరిధిలో లక్షలోపు రుణం గల 478మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, రెండో, మూడో విడుతల్లో కూడా ఇంకా వందల మంది రైతులకు రుణమాఫీ జరుగబోతుందని తెలిపారు. గ్రామపార్టీ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ సాంపేట రాము, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల ఐలయ్య, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి, దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్, దాట్ల గ్రామ మాజీ ఆదర్శరైతు వెంకన్న, వార్డ్ మెంబర్ జహంగీర్, ఉపాధ్యక్షుడు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఎంపీడీఓకు జీపీ సిబ్బంది వినతి



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి తక్షణమే పెండింగ్ వేతనాలను చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్‌వర్కర్ యూనియన్ నాయకులు యాకయ్య, వెంకన్న, రాంబాబు, చాంద్ పాషా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో బాలరాజుకు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందికి గత 12 నెలల నుండి కొంత మందికి వేతనం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పిల్లలను చదివించుకోలేక, కుటుంబాన్ని పోషించలేక అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్ పూర్వ జిల్లా గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు జన్మదినాన్ని పురస్క రించుకుని శుక్రవారం పాఠ్య సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను ఆదుకునేందుకు సంస్థలు ముందుకు రావాలని, పేద విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి, ఎఫ్ డబ్ల్యూసీ జిల్లా కోఆర్డినేటర్ వేలూరు శారద, జోన్ చైర్ పర్సన్ రేవూరి శ్రీదేవి, క్లబ్ కార్యదర్శి ఆమంచి రాధిక, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రమేష్, చిట్యాల ఎంపీపీఎస్ ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశ్వరావు, ఉపాధ్యాయులు హరిసింగ్, సీఆర్పీ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బైక్ దగ్ధం

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రమాదవశాత్తు బైక్ దగ్ధమైన ఘటన మండలంలోని జమ్లతండ సమీపంలో 132 కెవి టవర్ కరెంట్ లైన్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. వవరాల్లోకెల్తే... కోమటిపల్లి గ్రామానికి చెందిన ఉమాగాని వెంకన్న పని నిమిత్తం జమ్లతండ సమీపంలోని 132 కెవి టవర్ కరెంట్ లైన్ కిందినుండి కేసముద్రం వెళ్తున్నాడు. ఫోన్ రాగా ఎత్తే క్రమంలో బైక్ లోనుండి మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

వికలాంగురాలికి లయన్స్ క్లబ్ చేయూత

నవతెలంగాణ-మహబూబాబాద్

తల్లి లేని, తండ్రి అనారోగ్యంతో అవస్థ పడుతుండగా నేలమర్రి శ్రావణి అనే దివ్యాంగురాలిని లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ నేతృత్వంలో చైల్డ్ డెవలప్మెంట్ కమిటీ సహకారంతో శుక్రవారం హైదరాబాద్ మేడ్చల్ లోని క్రిస్టోజ్ చిల్డ్రన్స్ హోమ్‌కు పంపించారు. శ్రావణి పరిస్థితిని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తెలుసుకున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ఆమెకు వీల్ చైర్ అందించి ఆదుకున్నారు. వికలాంగురాలి పరిస్థితిని స్థానిక సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి దృష్టికి తీసుకెళ్లారు. శ్రావణని బాలికల సదనానికి పంపించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసి మేడ్చల్ లోని క్రిస్టోజ్ చిల్డ్రన్స్ హోమ్‌కు నిత్యావసర వస్తువులను అందించి ప్రత్యేక వాహనంలో పంపించారు. క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్, క్లబ్ సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి, కోశాధికారి అనుమాల సిద్ధార్థ్, క్లబ్ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోతులు పట్టిన గ్రామస్తులు

నవతెలంగాణ-మంగపేట

కోతుల బెడదను నివారించడంలో గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుండడంతో స్వయంగా గ్రామస్తులే రంగంలోకి దిగి కోతులను పట్టిన సంఘటన శుక్రవారం మండలంలోని కమలాపురం గ్రామంలో చోటుచేసుకుంది.కోతుల గుంపులు ఇండ్లపై పడి పెంకులను పీకడమే కాక బెదిరించిన వారిపై పడుతూ కరుస్తున్నాయని పలుమార్లు గ్రామపంచాయతీ అధికారుల దష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో చేసేదేమి లేక తమలో తామే చందాలు వేసుకుని కోతులను పడుతున్నట్లు కమలాపురం గ్రామస్తులు తెలిపారు. కోతుల సమస్యను పరిష్కరించేందుకు ఏ అధికారి ముందుకు రాకపోవడంతో గ్రామసభ ఏర్పటు చేసుకోని గ్రామంలోని ఉత్సాహ వంతులతో జట్లను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి, షాపులు వద్ద చందాలు వసూలు చేసుకుని కోతులను పట్టినట్టు తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగానికి పెద్దపీట

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

నవ తెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ అనేది ఒక పెద్ద పండగ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ అధ్యక్షతన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కిసాన్ సెల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటకష్ణ హాజరై పాలాభిషేకం చేసి ప్రజలతో మాట్లాడారు. మండలంలో ప్రస్తుతం లక్ష లోపు రుణమాఫీ విషయంలో 1086 చిన్న సన్న కారు రైతు కుటుంబాలకు సంబంధించిన 1458 మంది రైతులకు ఇప్పటివరకు 8,32,12,428 రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. ఇప్పటి నుండి మొదలుకొని ఆగస్టు 15వరకు విడతల వారీగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదని రైతులకు ఎలాంటి సందేహాలు అనుమానాలు ఉన్న సంబంధిత బ్యాంకు అధికారులను గాని మండల వ్యవసాయ అధికారిని గాని సంబంధిత అధికారులను కానీ అడిగి నివత్తి చేసుకోవాలని సూచించారు.కళ్యాణలక్ష్మి పథకానికి కూడా నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రతి పేద రైతు కుటుంబానికి లబ్ధి చేకూర్చి ఆర్థికంగా ఎదుగుదల సాధించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్ష కార్యదర్శులు గ్రామ కమిటీ అధ్యక్షులు మహిళా సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ గడ్డమీది దేవేందర్ తల్లి గడ్డమీది సారమ్మ ఇటీవల మర ణించగా విషయం తెలుసుకొని శుక్రవారం ఆ కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ జెడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, సీనియర్ నాయకులు ప్రదీప్‌రావు, సత్య నారాయణ, చంటి భద్రయ్య, కోగిల మహేష్, నర్ర భద్రయ్య, జహీర్ పాషా, గడ్డమీద భద్రయ్య పాల్గొన్నారు.



మొక్కుబడిగా రైతు రుణమాఫీ

బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కుబడిగా రైతు రుణమాఫీ చేసి గప్పలు కొడుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అన్నారు. భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో మండల అధ్యక్షులు గాదంకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రైతు రుణమాఫీపై జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా లక్ష లోపు రుణమాఫీ రైతుల ఆశలు ఆవిరి అయ్యేలా ఉందని అన్నారు. లక్ష లోపు రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య 40లక్షల మంది వుండగా కేవలం 11లక్షల మందికే రుణమాఫీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సంబరాల పేరిట పత్రికల్లో టీవీల్లో ప్రకటనల కోసం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వథా చేయడం సిగ్గు చేటని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల హామీ ప్రకారం ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులకు ఇచ్చి వారికి వెంటనే రైతుభరోసా ఎకరాకు అందజేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవింద్రాచారి,జినుకల కష్ణాకర్ రావు కిసాన్ మోర్చా ప్రభారి,రాయంచు నాగరాజు, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు,లాకావత్ రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జీ,సమ్మలాల్ తదితరులు పాల్గొన్నారు.



గోదావరి కరకట్ట బలోపేతానికి ముమ్మర ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ దివాకర

135 పునరావాస కేంద్రాలు ఏర్పాటు

రెండు పడవలు సిద్ధం

ప్రత్యామ్నాయంగా ఇసుక బస్తాలు ఏర్పాటు

నవతెలంగాణ ఏటూరునాగారం (ఐటీడీఏ)

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలను దష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలో భాగంగా గోదావరి కరకట్టకు ముప్పు వాటిల్లకుండా ఇంకాపటిష్టం చేయడానికి ప్రత్యామ్నాయంగా ఇసుక బస్తాల లతో ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ నుంచి 7 కిలోమీటర్ల దూరంలో కోతకు గురైన కరకట్ట వద్దకు చేరుకొని జరుగుతున్న ఇసుక బస్తాల పనులను కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 65మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని, మరో మూడుర రోజుల పాటు భారీ వర్షాలుంటాయన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఐదు మండలాలున్నాయని, 80ముంపు ప్రాంతాలను గుర్తించామన్నారు. వెయ్యి నుంచి 2వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వాజేడు, వెంకటాపురం(కె), ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల్లో 135 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 15 రోజుల క్రితం మంత్రి సీతక్క వచ్చి ఇక్కడ పరిస్థితులను పరిశీలించారన్నారు. 7కిలో మీటర్ల వద్ద కరకట్ట



దెబ్బతినడడంతో వాటిని పటిష్టపర్చేందుకు ఇరిగేషన్ ద్వారా పనులు చేపట్టామన్నారు. కరకట్ట పటిష్ట కోసం జియో ట్యూబ్ టెక్నాలజీతో పనులు వేగంగా జరిగేలా చూస్తామన్నారు. అయితే ఇప్పుడు గోదావరి నది పెరుగుతుండడం వల్ల తాత్కాలికంగా కరకట్ట కోతకు గురైన ప్రాంతాల్లో ఇసుక బస్తాలను వేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గోదావరి ఉధతి తగ్గిన తర్వాత కొత్త టెక్నాలజీ జియోట్యూబ్స్‌తో కరకట్ట పనులు మొదలవుతాయని తెలిపారు.ఈ సాంకేతిక పరిజ్ఞానం అస్సాంలోని బ్రహ్మాపుత్ర నది తీవ్రత వల్ల కరకట్టలు దెబ్బతిన్న ప్రదేశాలు చేపట్టినట్లు తెలిపారు. దానిని ఇక్కడ అమలు చేసి కరకట్ట పటిష్టపర్చడం జరుగుతుందని అన్నారు. వరదల వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి అందుబాటులో ఉంచామన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకునేందుకు 24/7 అధికారులకు విధులు కేటాయించామన్నారు.

కొండాయి వద్ద పడవ ఏర్పాటు

ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మత్స్యశాఖ, ఫైర్ శాఖల నుంచి పడవలను తెప్పించి కొండాయి వాగు వద్ద అండుబాటులో పెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ చెప్పారు. శుక్రవారం మండలంలోని కొండాయి వద్ద మధ్యలో ఆగిపోయిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్, వాగు ఉధతిని పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి వసతులు కల్పిస్తున్నారని ఆరా తీశారు. కొండాయి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పడవలు, ఎన్‌డీఆర్‌ఎఫ్‌తోపాటు పోలీసు, రెవెన్యూశాఖ, ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తారన్నారు. అలాగే ఊరట్టం వైపు వెళ్లేందుకు కూడా రవాణా మార్గం ఏర్పాటు చేస్తున్నాటు వివరించారు. ఎలిశెట్టిపల్లి గ్రామాల ప్రజల కోసం కూడా ఒక పడవను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే వాగులు ఉప్పొంగితే ఎవరు కూడా వాగులు దాటొద్దని డప్పు చాటిప్పులు వేయించాలని ఆదేశించారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వర్షాకాలం దష్ట్యా తక్షణ సహాయం కోరకు ఐటీడీఏలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 6309842395, ల్యాండ్‌లైన్ 08717-293246లను సంప్రదించాలన్నారు. వరద ఉధతి ఎక్కువ అయితే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలనిసూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఆయన మండల ప్రత్యేక అధికారి డీసీఎస్‌ఓ రాంపతి, ఇరిగేషన్ ఈఈ జగదీశ్వర్, కాంట్రాక్టర్స్, తహశీల్దార్ జగదీష్, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఎస్సై తాజొద్దీన్, ఎంపీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

విద్యుత్ వినియోగదారుల ఫోరం-1 టీజీ

ఎన్పీడీసీఎల్ చైర్‌పర్సన్ ఎన్‌వి గోపాలచారి

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యుత్ వినియోగదారులు పంపిణీ ఇతర అంశాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ డమే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్‌ఎఫ్) లక్ష్యమని చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భవన్ లో విద్యుత్ వినియోదారుల ఫోరం సమావేశం విద్యుత్ శాఖ అధికారులు ఇబ్బందితో కలిసి ఏర్పాటు చేశారు. విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సిజిఆర్‌ఎఫ్-1, వరంగల్ చైర్మన్ వేణుగోపాలచారి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేశాక పరిష్కారం కాకపోతే రాతపూర్వకంగా కానీ ఆన్లైన్లో కానీ సిజిఆర్‌ఎఫ్ దష్టిలో తీసుకురావచ్చు అని తెలిపారు. గ్రామ మండల జిల్లా స్థాయిలో విద్యుత్ వినియోగాలు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కరెంటు సరఫరాలో తరచూ అంతరాయం, హెచ్చుతగ్గులు మీటర్ సమస్య, ఎక్కువ బిల్లులు, ట్రాన్స్ఫార్మర్లో ఓవర్ లోడుతో దగ్ధమవడం, బిల్లుల



పేరులో మార్పు, స్తంభాల మార్పు, లూజులైన్ల వంటి సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించా లన్నారు. భూపాలపల్లి ఎస్సీ మల్సూర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏ రాత్రి వినియోగదారుల నుంచి ఫోన్ వచ్చిన స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో మెంబర్(టెక్నికల్) సిజిఆర్‌ఎఫ్-1 ఎన్పీడీసీఎల్ వరంగల్ కె రమేష్, ఇండిపెండెంట్ మెంబర్ సి జి ఆర్ ఎఫ్-1 ఎన్ నరేందర్, ఎస్ ఈ మల్సూర్, ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు, ఏడిఈ స్వామిరెడ్డి, ఏఈ రాములునాయక్, తాడ్వాయి ఏఈ వేణు కుమార్, తాడ్వాయి, ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల విద్యుత్ శాఖ ఏఈలు, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పసర ఎస్ఐ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాల నేపథ్యంలో మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పస్రా ఎస్సై కలామర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గురువారం కమలాకర్ మాట్లాడుతూ ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, కాలువలు, చెరువులు ఉప్పొంగే అవకాశం ఉందన్నారు. జాలర్లు కూడా వర్షాలు పడుతున్న సమయంలో చేపలు వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.

21న ఈవీఎం వ్యతిరేక జాతీయ సదస్సు

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 21న ఈవీఎం వ్యతిరేక జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య కోరారు. దేశ వ్యాప్తంగా ఈవీఎం వ్యతిరేక జాతీయ ఉద్యమం మరో చారిత్రక పోరాటాన్ని తలఎ స్తుందన్నారు. దేశంలోని ప్రధాన పార్టీలు తమ గురుతర బాధ్యతలను, కర్తవ్యాలను, విధు లను పూర్తిగా మరిచాయన్నారు. లాలూచీ, లోపాయికారి ఒప్పందాలు, అవగా హణలు, చీకటి ఏజెండాలతో అవకాశవాద రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. పాలకుల్లో పారదర్శకత, జవాబుదారితనం లేకుండా పోయిందన్నారు. దీనిపై పోరా టాలు చేసేందుకు కూడా వెనుకాడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఎన్నికల్లో అక్రమాలు, ఈవీఎం అవకతవకలు సహా అనేక కుట్రలు చేస్తున్నాయన్నారు. అనైతిక, అక్రమ పద్ధతులు, అక్రమ విధానాలతో గెలవడం వల్ల ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. ఈ తరుణంలో రాబోయే రోజుల్లో ప్రతి ఎన్నికను బ్యాలెట్ పేపర్ పద్ధతిలో నిర్వహించాలనే డిమాండ్‌తో ఈ నెల 21న హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్‌పీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ పాల్గొన్నారు.

సిహెచ్‌సి హాస్పిటల్ కు ఇన్వర్టర్ అందజేత

నవతెలంగాణ-గార్ల

స్థానిక ముప్పై పడకల ఆసుపత్రికి మండల కేంద్రం లోని మార్గదర్శి పాఠశాల కరస్పాండెంట్ చిట్టి బాబు,ప్రిన్సిపాల్ గుగులోత్ రమాదేవి లు శుక్రవారం సూపరింటెండెంట్ చింత రమేష్ కు పదివేల రూపాయల విలువైన ఇన్వర్టర్ ను అంద జేసినారు.ఈ సందర్భంగా కరస్పాం డెంట్ చిట్టి బాబు మాట్లాడుతూ హాస్పిటల్ లో రోగులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు, వారికి అందిస్తున్న వైద్య సేవల సందర్భంగా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా వైరింగ్ తో పాటు ఇన్వర్టర్ ను బహూకరించినట్లు తెలిపారు. ఇన్వర్టర్ అందజేసిన దాతల కు హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు హన్మంతరావు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



అనారోగ్యంతో సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు మృతి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని బుద్దారం గ్రామ పంచాయతీ తాళ్లూరి నర్సయ్య నగర్ (రైల్వే గేట్) కు చెందిన లాకా భద్రమ్మ (75) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. భద్రమ్మ మృతదేహంపై సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ భాగం లోకేశ్వరావులు ఎర్ర జెండా ను కప్పి నివాళులు అర్పించారు. భద్రమ్మ కుటుంబానికి సంతాప సానుభూతి ని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు సింగం వెంకటేశ్వర్లు, వాంకుడోత్ మోహన్, ఇస్లావత్ రాము,చెవుల బిక్షం,సంగు నాగరాజు, దస్రు,కాంగ్రెస్, టిడిపి నాయకులు కె.శ్రీనివాస్, ఎస్.రామకష్ణ తదితరులు ఉన్నారు.భద్రమ్మ మతి పట్ల సిపిఎం పార్టీ మండల మాజీ కార్యదర్శి మేదరమెట్ల గిరి ప్రసాద్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.





ఆకాల వర్షంతో కూలిన గోడ

నవతెలంగాణ-గార్ల

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా మండలంలో కురుస్తున్న వర్షాలకు జనజీవనం అనేక ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండల పరిధి లోని బుద్దారం గ్రామంలోని ఎస్సీ, బిసి కాలనీ కి చెందిన ఉప్పర వెల్లి వెంకటేష్ కు చెందిన ఇంటి గోడ కుప్పకూలింది. గోడ కూలిన సమయంలో వెంకటేష్ కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండటంతో పెను ప్రమాదం తప్పింది.గోడ కూలి ఇళ్లు కోల్పోయిన బాధితుడు వెంకటేష్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు. కాగ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాంపురం సమీ పంలో ఉన్న పాకాల చెక్ డ్యాం పై నుండి వరదనీరు పొంగి ప్రవహి స్తుండటంతో ఈ ప్రాంతం గుండా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... అట్రాసిటి కేసుల్లో ప్రభుత్వ యంత్రాంగం బాధితులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్ట ప్రకారం వెంటనే కేసులను నమోదు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి బాధితులకు అండగా ఉండాలని, అలాంటి వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం అందించడంతో పాటు వారికి పరిహారం అందించడం, దాడులకు పాల్పడిన వ్యక్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివద్ధి అధికారి సునీత, ఎస్సి కార్పొరేషన్ ఈ డి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగీలాల్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రావు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అంబాల చంద్ర మౌళి, రాసపల్లి భద్రయ్య, బోడ రాజు, గుగులోతు సంతోష్ నాయక్, భీమిని సారయ్య, సూర్యదేవర వనిత, కనకాల రజిత, కె.శ్యాంప్రసాద్, పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి అన్ని శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, ఇరిగేషన్ అధికారులు, పంచాయితి కార్యదర్శులు, పోలీసు అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అవుతున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులు నిర్వహించే కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యస్థానాల్లో ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాలలో పురాతన ఇళ్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాగులు, కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.చెరువులు, కుంటలను నిరంతరం పర్యవేక్షించాలని నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరగక ముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలలో నీటి నిల్వలు ఉండకుండా దోమలు, ఈగల వ్యాప్తి నియంత్రణకు ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని తెలిపారు. మురుగునీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేయించాలని అన్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగించాలని తెలిపారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. గర్భిణులను గుర్తించి ముందస్తు జాగ్రత్తగా ఆస్పత్రికి తరలించాలన్నారు. ఇప్పటి వరకు హై రిస్క్ ఉన్న 11 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించినట్టు తెలిపారు. గ్రామ స్థాయిలో జ్వరాల బారిన పడినవారిని గుర్తించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్య సేవలకు 7893323750 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల



ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. గత సంవత్సరం జరిగిన ప్రమాదాలు పునరావతం కాకుండా తగు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజూ గోదావరి వరద ప్రవాహం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. మత్స్య కారులు చేపల వేటకు వెళ్లరాదని , చెరువుల మత్తళ్లకి ఇనుప చేపల వలలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని మండలాలలో అత్యవసర పరిస్థితులలో అందుబాటులో గజ ఈత గాళ్ళను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. గ్రామాలు,మున్సిపాలిటీలో..ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని, ప్రజలను వ్యాధులు బారి నుంచి రక్షించాలని తెలిపారు. రూరల్ వాటర్ సప్లై శాఖ ద్వారా క్లోరినేషన్ మంచినీటి పరీక్షలు నిర్వహించి పరిశు భ్రమైన మంచి నీరు అందించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ...అన్ని మండలాలలో అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహకారం తీసుకోవాలని తెలిపారు. గత సంవత్సరం వరదలు సంభవించి నప్పుడు పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించారని ప్రత్యేకంగా మన జిల్లాలో ఒక వాటర్ బోటు 10 మంది శిక్షణ పొందిన పోలీసులతో డిస్ట్రిక్ట్ రిజర్వుడు ఫోర్స్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో వారి సేవలను వినియోగించుకోవాలని, ఏదైనా అత్యవసర సేవలకు 100 నంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆర్డీవో మంగిలాల్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పత్తి పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుతం ప్రతి పంటలలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి కె.రామారావు అన్నారు. మండలంలోని శేరిపురం గ్రామంలో వ్యవసాయ అధికారులు ప్రత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ హిట్ వీడ్ మ్యాక్స్ అనే కలుపు మందును ఒక ఎకరానికి 500 మి.లీటర్లు లేదా టర్గా సూపర్ 400 మి.లీటర్, హిట్ వీడ్ 250 మి.లీటర్ మిశ్రమాన్ని ప్రతి లో సరైన తేమ ఉన్నప్పుడు చేయాలని సూచించారు.కలుపు మందును పిచికారీ చేసిన తరువాత స్ప్రేయర్ ట్యాంక్ ను శుభ్రంగా కడిగి ఇతర మందుల ను పిచికారీ చేయాలని సూచించారు. రసం పీల్చే పురుగులు అయిన పేను బంక, తెల్ల దోమ,పచ్చ దోమ నివా రణకు థయోమిథాక్సమ్ లేదా ఎసటామిప్రైడ్ అనే మందులను తొలి దశలో వినియోగ ఉంచాలని సూచించారు.అదేవిధంగా నేరుగా వెదజల్లిన వరి విత్తనాలలో 20 రోజుల తరువాత కలుపు సమస్య అధికంగా ఉంటుందని కలుపు ను నివారించి నప్పుడే పంట ఏపుగా ఎదిగి పిలకలు వస్తాయని అన్నారు. కలుపు నివారణకు కౌన్సిల్ యాక్టివ్ అనే మందును 90 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని రైతు లకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎఈ వో ప్రశాంత్,రైతులు ఐ.వెంకటరెడ్డి, యం.సైదయ్య తదితరులు ఉన్నారు.



కస్తూర్బా పాఠశాలను జీసిడిఓ తనిఖీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మహబూబాబాద్ జిల్లా జీసిడిఓ విజయ కుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మెనూ ప్రకారం ఆహారం అందుతుందా విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉత్తమ ఫలితాలు అందించేందుకు కషి చేయాలని సూచించారు. పాఠశాల వెనుక భాగంలో జరిగిన పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తదుపరి పలు రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత పాల్గొన్నారు.

నేలకొరిగిన ఇల్లు..

చేనేత మగ్గం ధ్వంసం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని తస్సరు కాలనీ చెందిన కొండ్రాల రాకేష్ పెంకుటిల్లు భారీ వర్షానికి కూలిపోయింది. అందులో చేనేత మగ్గం కూడా పూర్తిగా ధ్వంస మైనట్టు బాధితుడు తెలిపాడు. తమకు ప్రభు త్వం నష్టపరి పరిహారం చెల్లించి ఇల్లు మం జూరు చేసి ఆదుకోవాలని కోరారు.

8 లీటర్ల నాటు సారా స్వాధీనం... కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

8 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని మహిళ పై కేసు నమోదు చేసిన సంఘ టన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పూమ్యా తండా గ్రామంలో పోలీసులు పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా దుగ్గిరాల సరస్వతి అనే మహిళ తన ఇంటి ముందు అక్రమంగా 8 లీటర్ల నాటు సారాను కలిగి ఉండగా సారాను స్వాధీనం చేసుకొని మహిళ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. శుక్రవారం చెల్పూర్ గ్రామానికి చెందిన పిట్టల సతీష్, కోల రాజు, బత్తిని రాములు, చేదారపు తిరుపతి, రేపాల రాజు, సీత మధుకర్, నరేందర్, గునిగంటి రాజులు పేకాటాడుతున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లి తనిఖీ చేశారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి రూ.5,200 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
హనుమకొండ
శనివారం జులై 20, 2024
www.navatelangana.com

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలి: జీఎంపీస్

నవతెలంగాణ-ఐనవోలు

మండలం కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జీఎంపీస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్టచిన్నరాజు, తెలంగాణ డైనోస్టిక్స్ ల్యాబ్ టెస్టులను ఇతర సౌకర్యాలను సందర్శించి, వారు కూడా టెస్టులు చేపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, వీధి కుక్కల ద్వారా సంభవించే రేబిస్ వ్యాధులకి సంబంధించిన అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హాస్పిటల్లో పేషెంట్లకు తగిన చికిత్స చేసి అలాగే టెస్టులు చేపీయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ జి శ్రీనివాసరావు, సూపర్వైజర్లు, సునంద, రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను పోలీసులతో ముందస్తు అరెస్టు చేస్తుందని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు కొమ్ముల శివ అన్నారు. బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నిరుద్యోగుల చలో సెక్రటేరియట్ ముట్టడి పిలుపును పురస్కరించుకొని గురువారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేసి కస్టడీలో ఉంచుకోవడాన్ని శివ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 7 నెలల కాలంలోనే తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోగులను, యువజన విద్యార్థి నాయకులకు భయపడి అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అసమర్ధ పాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై శాంతియుతంగా అడుగుతుంటే అక్రమ అరెస్టులు చేయడం, విలేకరుల పైన దాడులు చేయడం ప్రజాపాలనకు నిదర్శనమా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని, గ్రూప్ 1, 2, 3, 4 ఉద్యోగాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అక్రమ అరెస్టులు నిలిపివేసి, ప్రజాపాలన చేయాలని శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మూఢనమ్మకాలను నమ్మవద్దు

దించిపోసుడులను స్వయంగా తొలగించిన అశోక్

నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలు శరవేగంగా అభివద్ధి చెందుతున్నప్పటికీ, ప్రజలు తమ మానసిక, ఆర్థిక, శారీరక సమస్యలకు మాయలు, మంత్రాలు కారణమని, భూత వైద్యుల మోసపూరిత మాటలకు ప్రభావితం అవుతున్నారని, మూఢనమ్మకాలను నమ్మవద్దని సామాజిక సేవకుడు అమ్మ అశోక్ అన్నారు. మండలంలోని పెద్దకొడపాక గ్రామంలోని మూడు బాటల కూడలిలో గుర్తుతెలియని వ్యక్తులు పెట్టిన కోడిగుడ్లు, మాంసంతో వండిన వంటకాల పెట్టిన దించిపోసులను శుక్రవారం ఆయన గ్రామస్తుల సమక్షంలో స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ వీటితో ఎలాంటి భయాందోళన చెందవద్దని, వీటితో ఎలాంటి ప్రయోజనాలు ఉండవని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబాలుతున్నాయని, వైద్యులు చెప్పిన సలహాలు, సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఆయన వెంట మంగళపల్లి రవి పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో

నవతెలంగాణ-కమలాపూర్:

మండల వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి గుండె బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపూర్, శనిగరం గ్రామాలలో కార్యదర్శిలతో కలిసి శిథిల వ్యవస్థలో ఉన్న గహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించకూడదని, వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండరాదని సూచించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు తగు సూచనలు చేశారు. శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను గ్రామాలలో పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలోని పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలలో వారికి పునరావాసము ఏర్పాటు చేసి, వారి బాగోగులు చూసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు వాటిని పరిశీలిస్తూ ఏమైనా మరమ్మతులు ఉంటే ఆయా ఆయా శాఖల అధికారులకు తెలియపరుస్తూ, గ్రామాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, జరగకుండా ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సెక్యూరిటీ సర్వీస్ ఏర్పాట్లు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఆగష్టు 1 నుంచి కాకతీయ విశ్వవిద్యాలయం కాంపస్, విశ్వవిద్యాలయ కళాశాలలు, ఖమ్మం, కొత్తగూడెం పి.జి సెంటర్ లలో నూతన సెక్యూరిటీ సర్వీసెస్ ఏర్పాటు చేస్తున్నట్టు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు, వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ కరుణ వాకాటి అనుమతుల తో ఈ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేస్తునట్టు అయన వెల్లడించారు, మొత్తం విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని విశ్వవిద్యాలయ కళాశాలలో 133 మంది శిక్షణ పొందిన సెక్యూరిటీ ని, 6 గురు సెక్యూరిటీ పర్యవేక్షకులను, ప్రారంభం లో 11 నెలల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసినట్టు తెలిపారు, సెక్యూరిటీ సంస్థ ఎంపిక ను టెండర్ ప్రక్రియ ద్వార, విశ్వవిద్యాలయ కమిటీ ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు, దీనికి సంబందించిన ఆర్డర్ ను రిజిస్ట్రార్ అ సెక్యూరిటీ సంస్థ ప్రతినిదులకు అందచేసారు, రిజిస్ట్రార్ తో పాటు అబివద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య, సహాయ రిజిస్ట్రార్ సిహెచ్, ప్రణయ కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-దామెర

ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని దామెర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఒగ్లాపూర్ లో రుణమాఫీ అయిన రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలోప్రకటించిన విధంగా ఆరోగ్యారెంటీ లైన వాటిలో అమలు చేస్తూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,500 కి గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ బీమా పెంపు ,వీటితోపాటు రైతులకు ఇచ్చిన 2022 మే 6 న వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేరైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని అన్నారు .దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

వావిలాల ఉన్నత పాఠశాలకు ఆట వస్తువుల బహుకరణ

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించి తమ ప్రతిభను కనబరుచుకోవాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సూచించారు. శుక్రవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలకు సుమారు 10000 విలువచేసే ఆట వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు కనుమరుగు కాకూడదనే సదుద్దేశంతో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పాఠశాలలకు క్రీడా వస్తువులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంకుల వద్ద రైతుల సందడి..

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రుణమాఫీ గురువారం సాయంత్రం అమలు చేయడంతో రుణమాఫీ పొందిన రైతులకు సెల్ ఫోన్ లో మెసేజ్లు రావడం, రుణమాఫీ జాబితాలో పేరు ఉండడంతో రైతులు శుక్రవారం బ్యాంకుల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దీంతో బ్యాంకుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. శాయంపేట గ్రామంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ లో 498 మంది రైతులకు రూ. 3 కోట్ల 60 లక్షల 95 వేల 659 రూపాయల రుణమాఫీ వచ్చినట్లు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ తెలిపారు. రుణమాఫీ పొందిన రైతుల పేర్లను బ్యాంకు ముందు నోటీసు బోర్డులో ప్రచురించారు. జాబితాలో తమ పేరు ఉందో, లేదో తెలుసుకోవడానికి రైతులు ఎగపడ్డారు. రైతులు తీసుకున్న రుణంలో చెల్లింపు ఉన్నవారికి ఎస్ పిఏ గా నమోదు చేశారు. వీరు కొద్ది మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించినట్లయితే మరుసటి రోజు రుణమాఫీ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. మరి కొంతమంది రైతులకు రెన్యువల్ కాకపోవడంతో డ్యూ ఆఫ్ రెన్యువల్ గా ప్రకటించడంతో సంబంధిత రైతులు రెన్యువల్ చేసుకున్నట్లయితే రుణమాఫీ వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.

ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి సంరక్షిస్తేనే మానవ మనుగడ..



కార్పొరేటర్ శివకుమార్

నవతెలంగాణ-హసన్ పర్తి

ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యమని ప్రతీ విద్యార్థి తమ పరిసర ప్రాంతాలలో సాధ్యమైనన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే మానవ మనుగడ సాధ్యమని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ కోరారు. 66వ డివిజన్ కేంద్రం సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం, మొక్కల పంపిణీ కార్యక్రమం పాఠశాల నేషనల్ గ్రీన్ కార్ప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ శివకుమార్, పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రిటైర్డ్ జిల్లా వన సంరక్షణ అధికారి పురుషోత్తం, ప్రత్యేక అతిథిగా పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ పరుశురాములు హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోటి శాంతారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి కే.పురుషోత్తం మాట్లాడుతూ 33 శాతం వనాలు ఉండాలని ప్రస్తుతం అవి 23 శాతమే ఉన్నాయన్నారు. మనకు గాలి, నీరు ఆహారము, చెట్ల నుండి లభిస్తాయన్నారు. మనం నిత్యజీవితంలో వాడే వస్తువులన్నీ కూడా వనాల నుండి సేకరించడం జరుగుతుందన్నారు.లక్క, జిగురు, బంక, తేనె, పండ్లు, పూలు కలప అనేక రకాల ఔషధములు లభిస్తాయన్నారు. కాబట్టి చెట్లను నాటి సంరక్షించాలని విద్యార్థులుగా మీ భావి జీవితము సుఖ సంతోషాలతో గడపాలంటే చెట్లను నాటాలన్నారు. పుట్టినరోజులు, పండుగలు, పర్వదినములు, విశేషమైన రోజులలో తీపి జ్ఞాపకాలుగా చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలనకోరారు. కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ చెట్లు మన జీవితంలో అంతర్భాగమని మనకు జన్మనిచ్చిన మాతమూర్తికి మించిన దైవం లేదు కాబట్టి అమ్మ పేరుతో చెట్టును నాటి అమ్మ మనకు ఎంత ప్రేమతో మన ఎదుగుదలకు తోడ్పడిందో అలాగే అమ్మ పేరుతో పెట్టిన చెట్టును ప్రేమాస్పదంగా పెంచి ఆ జ్ఞాపకాలను పదిలపరుచుకోవాలన్నారు. విద్యార్థులుగా మీరు మన దేశ సౌభాగ్యానికి చెట్లను పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో గత 30 సంవత్సరాలుగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులచే మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతను అప్పగించడం చాలా సంతోషించదగ్గ విషయమని ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ప్రిన్సిపాల్ ని కోరారు. ఐక్యవేదిక జాయింట్ సెక్రెటరీ పరుశురామ్ మాట్లాడుతూ చెట్లను నాటడం నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థులకు కొన్ని హక్కులు ఉన్నాయని వాటిని సంరక్షించుకుంటూ బాధ్యతగా మెలగాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోటి శాంతారాం కర్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వటమహోత్సవ కార్యక్రమంలో భాగంగా 30 వేల మొక్కలు హసన్ పర్తి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు భాగస్వామ్యంతో నాటించి వాటిని సంరక్షించడం జరిగినదని అవి నేడు వక్షాలుగా ఎదిగి పూలు, పండ్లు ఇస్తున్నాయని తెలిపారు. హరితహారం కార్యక్రమం కింద 30 సంవత్సరములుగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలకు జాతీయ, రాష్ట్ర, అసెంబ్లీలో జిల్లా స్థాయిలలో సుమారు 60 వేల అవార్డులు రివార్డులు సాధించడం జరిగినదని తెలిపారు. ఆరుసార్లు పర్యావరణ మిత్ర అవార్డు, జాతీయ స్థాయిలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి సంస్థ హైదరాబాద్ యందు, ఐదుగురు కేంద్ర మంత్రులు, ఇద్దరు ముఖ్యమంత్రులు, ఇద్దరు గవర్నర్లు, రాష్ట్ర మంత్రులచే అవార్డులు స్వీకరించిన భారతదేశంలోని ఏకైక పాఠశాల మన సుజాత విద్యానికేతన్ పాఠశాల ఇకముందు కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు చదువు ఒక్కటే కాకుండా సమాజంలో బాధ్యత గల భావిభారత పౌరులుగా వారిని తీర్చిదిద్ది వారి ఉన్నతికి తోడ్పడుతామని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథులచే చెట్లు నాటించారు. విద్యార్థులకు చెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, అచ్యుత్ రెడ్డి, అరుణ, సిహెచ్.సంధ్య, సిహెచ్.సుచిత్ర, రాధాకుమారి, ప్రవళిక, సుధారాణి, దేవిక, సబిహబేగం, గీత, సరిత, ఎస్.సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన అంటే అరెస్టులా..

బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు భైరపాక ప్రశాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ, జాబ్ క్యాలెండర్, విడుదల చేయాలని, నిరుద్యోగులు ఇచ్చిన ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమానికి గాను, కాంగ్రెస్ ప్రభుత్వాప్రశ్నించినందుకు గాను, నిరుద్యోగులకు మద్దతుగా నిలుస్తున్నందుకు గాను, అక్రమంగా అరెస్టు చేసి హనుమకొండ పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షుడు భైరపాక ప్రశాంత మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తే ఈ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థి నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, గ్రూప్ 2 గ్రూప్ 3 పెంచి, వాయిదా వేయాలని డిమాండ్ చేశారు, ఇలాంటి అరెస్టులకు భయపడబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి ,యువత మోసం చేసిందని, ఎంత భయభ్రాంతులకు చేసిన మా పోరాటం ఆగబోదని అన్నారు. రానున్న రోజుల్లో నిత్యం నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు. అరెస్టు చేసిన వారిలో రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బానోతు రాజేష్ నాయక్, విద్యార్థి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మండల ప్రత్యేక అధికారి మేన శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్ పర్తి

మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయ ప్రత్యేక అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మేన శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మేన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న ఖాళీ ప్రదేశాలలో, ఇంటి అవరణలో ప్రజలతో మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకునేలా అవగాహన కల్పించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కషి చేయాలన్నారు. అంతే కాకుండా వనమహోత్సవం ద్వారా గ్రామాలలో విరివిగా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షా కాలం సీజన్ కావడంతో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే మురుగు నీటి డ్రైనేజీలను నిత్యం శుభ్రం చేయడం, వాటిలో ఆయిల్ బాల్స్ వేయడం, రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇండ్లలో గుంతలు, పాత సామాను, డ్రమ్ములలో నీటి నిల్వలు లేకుండా చూసి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రభల కుండా ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఏపీఓ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ సునీల్, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

టీఏడీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మిడి శెట్టి రాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆటో డ్రైవర్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హనంకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీ ఏ డి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మిడి శెట్టి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఏటా 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించి ఏడు నెలలు కావాల్సింది నేటికి కార్యరూపం దాల్చలేదు ఫలితంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఆటోడ్రైవర్లు ఆలయానికి నష్టం జరిగింది. వేలాది మంది ఆటో డ్రైవర్లు అప్పుల్లో పాలవుతున్నారు లక్షలాదిమంది ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఆదుకోవడానికి ఇచ్చిన మాటలకు కట్టుబడి ప్రతి ఆటో డ్రైవర్ కు ఏటా 2500 వందల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఆరు లక్షల మంది ఆటో డ్రైవర్లకు 1000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్ల బీమా పథకం అమలు చేయాలని కోరుతూ జులై 24 హన్మకొండ ఏకశిలా పార్కు టి ఏ డి యు వరంగల్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ధర్నా కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఏ డి యు నాయకులు గాని రాజు, ఆవుల నవీన్ కుమార్, అక్కినపల్లి అంజయ్య, గోపన బోయిన రాజు, బరిగల కష్ణమూర్తి, ఆమంచి ప్రశాంత్, బండారి శ్రీకాంత్ ఆకుల వెంకటేష్ పత్తి నరసయ్య, పసుపుల రాజ్ కుమార్ గడ్డం కిరణ్ పరశురాములు, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో చైతన్యమే సాధికారత



డాక్టర్ పల్లెపాడు దామోదర్

నవతెలంగాణ-ఆత్మకూరు

మహిళల్లో చైతన్యమే మహిళా సాధికారత అని సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రం లో మండల స్థాయి మహిళ స్వయం సహాయక సంఘం అధ్యక్ష, కార్యదర్శుల కు లింగాధారిత హింస పై శిక్షణ కార్యక్రమమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామోదర్ హాజరై మాట్లాడుతూ సర్వోదయ సంస్థ సామాజిక అభివద్ధి లో భాగంగా వివిధ వర్గాలతో పని చేస్తూ, ప్రత్యేకం గా మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నా దని అన్నారు. మహిళలు ఎంతో శక్తి వంతులని కుటుంబ భాధ్యతలతో పాటు ఎన్నో రంగాలలో తమ ప్రతిభ ను చాటుతున్నారని అన్నారు. అలాగే సమస్యలకు, హింసకు గురైన మహిళలకు సరైన సహకారం అందించి నట్లయితే ఆమెకు, కుటుంబానికి మంచి భవిష్యత్ ఇచ్చినట్లు అవుతుంది అని ఆయన అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో సర్వోదయ సంస్థ సమస్య లలో ఉన్న 27 వేల కుటుంబాలకు సహకారాన్ని అందించిందని అన్నారు. గ్రామాలలోని మహిళా సమస్యలు స్వయం సహాయక సంఘాలు ప్రతినిధులు గుర్తించి పరిష్కార దిశగా పనిచేయాలని కోరారు. అనంతరం ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు కుటుంబం నుండే వివక్ష ను నివారించి, ఆడవారి ప్రాధాన్యత ను చెప్పే విధంగా ఉండాలి అని అన్నారు. కార్యక్రమం సమన్వయకర్త అడ్వకేట్ గోపు వనజ మహిళా చట్టాలు, రక్షణ వ్యవస్థ ల గూర్చి ఆమె వివరించారు. ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ మహిళలపై హింసకు కారణాలు వివరిస్తూ, హింసలేని సమాజాన్ని మహిళలకు అందించడం మన భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర, ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ శ్రీలత, సఖి కేస్ వర్కర్ వినీల, పది గ్రామల ఎస్ హెచ్ జి ప్రతినిధులు పాల్గొన్నారు.

జనగాం



పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల నియామకాన్ని చేపట్టాలి: పీఆర్టీయూ

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఉపాధ్యాయులే పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టాల్సి వస్తుందని, పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరుతూ త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొల్ల మహిపాల్ రెడ్డి, నూకల ఎల్లారెడ్డిలు అన్నారు. పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పాలకుర్తి, బొమ్మెర, గూడూరు, వల్మీడీ, విసునూరు, తొర్రూరు పాఠశాలల్లో సభ్యత్వాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులతో పాటు యాజమాన్యాల, గురుకుల సొసైటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు ఇప్పించిన ఘనత పిఆర్టియు టి యస్ సంఘానికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించే విధంగా నూతన హెల్త్ స్కీంను త్వరలో సీఎం ద్వారా ఉత్తర్వులు ఇప్పిస్తామని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు బదిలీలకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బైకాని వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రవీణ, సూరప్రకాష్, ఇమామ్ అలీ, రాజేంద్రప్రసాద్, ఏకాంబ్రం, మురళి, సురేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: సీఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదని , తగు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని శివుని పల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రం మధుమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటోలకు పోలీసు నెంబర్ స్టిక్కర్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పక యూనిఫాం ధరించాలని, సరియైన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు, బొల్లం వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం


కాంగ్రెస్ నాయకుడు గుర్రపు బాలరాజు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ఎప్పుడైనా ముందు ఉంటానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు అన్నాడు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది చెప్తాదని సాధ్యం కానీ హామీలను ఇవ్వదని రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎలక్షన్ల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జలగం మానుకోవాలని ప్రభుత్వం నిత్యం ప్రజలు రైతుల గురించి ఆలోచిస్తుందని అన్నారు.

గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్సై: శ్వేత

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకోబడిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై అయ్యల శ్వేత. చెప్పిన వివరాల ప్రకారం. శుక్రవారం ఉదయం 11:30 గంటలకు పెట్రోలింగ్ నిమిత్తం మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, నమ్మదగిన ముందస్తు సమాచారం మేరకు మండల సెంటర్ లో గల హనుమాన్ పాన్ షాప్ దగ్గరికి వెళ్ళి తనిఖీ చేయగా అందులో ఉన్న భానోత్ అనిల్. సన్నాఫ్ గోవింద్ వయసు 24 సంవత్సరాలు సోమల తండా గ్రామం వాచ్యతండా గ్రామపంచాయతీ అను వ్యక్తి పోలీస్ సిబ్బందిని చూసి తెల్లని సంచి పట్టుకొని పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి అతని చేతిలో ఉన్న సంచిని తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు అందులో 48 అంబర్ ప్యాకెట్లు, 12 మిరాజ్ ప్యాకెట్లు ,12 ఆర్ఆర్ ప్యాకెట్లు, 66 బాబా ప్యాకెట్లు, 10 స్వాగత్ ప్యాకెట్లు, ఉండి వీటి విలువ మొత్తం 2200 రూపాయలు ఉండగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్మి ప్రజల ప్రాణాలకు హానీ కలుగుతుందని తెలిసి కూడా అట్టి గుట్కా ప్యాకెట్లు కలిగి ఉన్న అతనిని పోలీస్ స్టేషన్ రమ్మని చెప్పి గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి అతనిపై చర్య గురించి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని. ఎక్కడైనా గంజాయి, గుట్కా, మత్తు పదార్థాలు నిల్వ ఉన్న, విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సమాజానికి కిషన్ స్ఫూర్తిదాయకం

టిడబ్ల్యూజేప రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

నేటి సమాజానికి గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, రిటైర్ హెడ్మాస్టర్, అంబేద్కర్ వాది గుగులోత్ కిషన్ నాయక్ స్ఫూర్తిదాయకమని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ పొందిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కిషన్ నాయక్ నివాస గహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఏ)ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ నిస్వార్థంగా ప్రజల కోసం అంబేద్కర్ ఆలోచన విధానంతో దళిత గిరిజన బహుజన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి ఆలోచన విధానాలను నేటి యువత తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఉచిత అన్నదానంతో పాటు, వద్దులకు దుప్పట్లు, పుస్తకాలు నోట్ బుక్కులు పెన్నులు అందించిన గొప్ప సేవకుడని ఆయన సేవలను అభినందించారు. వెనుకబడిన వర్గాల కోసం సేవ చేయడానికి కిషన్‌నాయక్‌పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్, రాష్ట్ర నాయకులు భానోత్ బాలు నాయక్, గిరిజన సంఘం నాయకుడు హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

9

శనివారం జులై 20, 2024

www.navatelangana.com

ఈ నెల 23 నుంచి సదరం సర్టిఫికెట్ల జారీకి షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-ములుగు

ఈ నెల 23నుంచి తేదీల వారిగా ములుగు జిల్లాలో నూతన, రెన్యూవల్ సదరం సర్టిఫికెట్ల జారీకి షెడ్యూల్‌ను విడుదల చేశారు. ములుగు జిల్లా ఆసుపత్రి లో డిసీహెచ్ఎస్ డాక్టర్ పి జగదీశ్వర్ అధ్యక్షతన శుక్రవారం సదరం క్యాంపుల షెడ్యూల్ కొరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య, డిపిఎం ఏ సతీష్, ఏడిఎం కె సుజాత, అడ్మిన్ అసిస్టెంట్ ఆర్ పద్మ పాల్గొన్నారు. దివ్యాంగుల సదరం క్యాంపుల నిర్వహించడానికి మూడు నెలల షెడ్యూలు విడుదల చేశారు. సదరం క్యాంపుల షెడ్యూల్ తేదీలు, విభాగాలు వివరించారు. ములుగు జిల్లాలోని కొత్తగా సదరం ధ్రువీకరణ పత్రం పొందాలనుకున్నవారు, గడువు ముగిసిన సదరం ధ్రువీకరణ పత్రం పునరుద్ధించు కోవాలనుకునేవారు వారి ఆధార్ కార్డు తీసుకుని దగ్గర్లోని మీ సేవ కేంద్రంకి వెళ్లి రూ.35 చెల్లించి దివ్యాంగుల స్లాట్ బుకింగ్ చేసుకుని మీ సేవ వారు ఇచ్చిన రసీదు, సంబంధిత వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకొని ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా ఆసుపత్రికి సదరం క్యాంపు హాజరు కావాలని తెలిపారు. వైద్య నిపుణుల ద్వారా అంతిమ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఏకకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో శుక్రవారం మండలంలోని లింగగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పులి మంజుల ఆధ్వర్యంలో శుక్రవారం రైతుల పక్షాన రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారుఅనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మదారపు భాస్కర్, పులి అశోక్, బొమ్మనపల్లి గణేష్, చిందం కుమార్, మాదారపు చరణ్, చంద్రయ్య, ప్రభాకర్, కుక్కల అశోక్, సాగర్, చిన్న వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నేత్ర అవయవ శరీర దాన ఐక్యవేదిక సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నేత్ర అవయవ శరీరదాన ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర నాల్గో వార్షికోత్సవ సమావేశాన్ని రేపు (ఆదివారం) కాకతీయ యూనివర్సిటీ క్రాస్‌రోడ్ గోపాలపురం వద్ద నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక వరంగల్ జిల్లా డైరెక్టర్ కోన్‌రెడ్డి మల్లారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేత్ర అవయవ శరీర దాన ప్రాముఖ్యతను, భావజాలాన్ని రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయికి వ్యాప్తి చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మల్లారెడ్డి తెలిపారు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ విజేందర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్రం ప్రభుత్వం రైతుకుల ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి లక్ష రూపాయలు రుణమాఫీ చారిత్రక నిర్ణయమనిచెన్నారావుపేట గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్ అన్నారు. కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని కొనియాడారు.ఆగస్టు 15కంటే నెలరోజుల ముందే హామీని అమలు చేసి నిబద్ధతను కాంగ్రెస్ చాటుకుందన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో

113 మంది కానిస్టేబుళ్లు బదిలీ

నవతెలంగాణ-ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ల లో విధులు గత ఐదు సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్న 113 మంది కానిస్టేబుళ్లకు కౌన్సిలింగ్ పద్ధతిలో కానిస్టేబుళ్లు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎంపిక చేసుకున్న పోలీస్ స్టేషన్ల కు బదిలి చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

పని చేస్తున్న షాపులోనే చోరీ చేసిన ఘరానా దొంగ అరెస్టు

- భారీగా బంగారం స్వాధీనం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



బంగారం కరిగించే షాపులో నమ్మకం అనే ముసుగులో పనిచేస్తూ అదును చూసి భారీ మొత్తంలో బంగారాన్ని చోరీ చేసిన ఘరానా దొంగను సిసిఎస్ మరియు మట్వాడా పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. పోలీసులకు పట్టుబడిన ఈ దొంగ నుండి పోలీసులు సుమారు 52 లక్షల విలువగల 700 గ్రాముల బంగారు బిస్కెట్లతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘరానా దొంగ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ మహరాష్ట్ర సాంగ్లీ జిల్లా, సాల్సింగే తాలూకా, భాగ్యనగర్ ప్రాంతానికి చెందిన 30 సంవత్సరాల సురేష్ లక్ష్మన్‌బాద్ ఒంటరిగా జీవిస్తూ బంగారం వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ఈ వ్యాపారం ద్వారా వచ్చే అదాయంతో నిందితుడు త్రాగుడు, సట్టా,మట్కా లాంటి జూదాలను బానిస మారి అప్పుల పాల్కెయి కొద్ది రోజులు ఉపాధి కొసం ప్రయత్నించగా ఉపాధి దోరకపోవడంతో స్వంతం పిజ్జా వ్యాపారాన్ని కొద్ది రోజులు నిర్వహించి జల్సాల కారణంగా నిందితుడు మరోమారు ఈ వ్యాపారంలో నష్టపోయాడు. తాను చేసిన అప్పుల తీర్చాలంటే ఎద్కెనా బంగారం దుకాణంలో కొద్ది రోజులు నమ్మకంగా పనిచేసి అదును చూసి షాపులోని పెద్ద మొత్తంలో చోరీ చేసి దానిని అమ్మగా వచ్చే డబ్బుతో అప్పులు తీర్చి జల్సాలు చేయాలని నిందితుడు నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా తనకు పరిచయస్తుడి ద్వారా వరంగల్ నగరంలోని విశ్వకర్మ వీధిలో బంగారం కరిగించే బట్టి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న సంజయ్ వద్ద నిందితుడు గత మే నెల 24తేదిన పనిలో చేరాడు. కొద్ది రోజులు నిందితుడు ఎంతో నమ్మకంతో పనిచేస్తూ దుకాణం యజమాని పూర్తి నమ్మకస్తుడిగా మారడంతో బట్టి దుకాణం యజమాని సంజయ్‌కి నిందితుడిపై నమ్మకం వుంచి షాపు సంబంధించిన తాళాలు అందజేసి బయటి వేళ్ళేవాడు.

ఈ క్రమంలో నిందితుడు పనిచేస్తున్న దుకాణంలో కరిగించేందుకు పెద్ద మొత్తంలో బంగారం షాపులోకి రావడంతో నిందితుడు షాపులో వున్న బంగారాన్ని చోరీ చేసేందుకు సిద్ధపడ్డాడు. నిందితుడు అదును చూసి గత నెల జూన్ 14 వ తేదిన షాపు యజమాని సంజయ్ పనిపై బయటకి వెళ్ళడంతో నిందితుడు షాపులోని సిసి కెమెరాలను అపివేసి దుకాణంలో వున్న ఎనిమిది వందల గ్రామాల బంగారాన్ని చోరీ చేసిన అక్కడి నుండి పారిపోయినాడు.

జరిగిన దొంగతనంపై షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి అధ్వర్యంలో సిసిఎస్, మట్వాడా ఇన్స్‌స్పెక్టర్లతో ప్రత్యేక దర్యాప్తు బందాలను ఏర్పాటు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పోలీసుల వద్ద వున్న టెక్నాలజీ వినియోగించుకోని పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా కొనసాగించారు. ఈ నిఘాలో భాగంగా నిందితుడు చోరీ సోత్తును అమ్మేందుకు నిన్నటి రోజు అనగా జుల్కై 18వ తేదిన సికింద్రబాద్ నుండి విజయవాడకు రైలులో ప్రయాణిస్తున్నట్లుగా నమ్మకమైన సమచారం పోలీసులకు రావడంతో నిన్నటి రోజు సాయంత్రం 6.30 గంటలకు వరంగల్ రైల్వే స్టేషనలో నిఘా పెట్టిన పోలీసులకు నిందితుడు ఫ్లాట్‌ఫారంపై మంచినీటి బాటిల్ కోనుగోలు చేస్తూండగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తనీఖీ చేయగా చోరీ సోత్తును గుర్తించిన పోలీసులు నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి విచారించగా. చోరీ అనంతరం నిందితుడు తన స్వగ్రామానికి వెళ్ళి మూడు రోజుల అనం తరం తన వద్ద వున్న ముద్ద బంగారాన్ని అమ్మేందుకు కష్టమవుతుందని పూణేలోని నస్రాపూర్‌లో బంగారాన్ని కరిగించే బట్టి వ్యాపారం నిర్వహిస్తున్న తన మిత్రుడ్కెన సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటు వద్ద చోరీ సోత్తు బంగారాన్ని కరిగించి వంద గ్రాముల చొప్పున ఎనిమిది బిస్కెట్లుగా మార్చి అందులో వంద గ్రాముల బంగారాన్ని సూరజ్ తానాజీ యాదవ్ ఆలియాస్ పింటుకి అమ్మినాడు.మిగిలిన 700 గ్రాముల బంగారాన్ని నిందితుడు నాగ్‌పూర్, అమరావతి, ముంబాయి,పూణే, హైదరాబాద్ ప్రాంతాల్లో అమ్మేందుకు యత్నించగా బంగారం అమ్ముడు పోక పోవడంతో నిందితుడు బంగారాన్ని విజయవాడలో అమ్మేందుకు రైలులో ప్రయాణిస్తున్న సమయంలో పోలీసులకు చిక్కాడు. అలాగే నిందితుడు తమ స్నేహితుడికి అమ్మిన వంద గ్రాముల బంగారాన్ని త్వరలోనే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ మీడియా వెల్లడించారు.

నిందితుడిని సకాలంలో పట్టుకోని భారీ మొత్తంలో బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్‌రాజు, వరంగల్ ఏసిపి నందిరాంనాయక్, సిసిఎస్,మాట్వాడా ఇన్స్‌స్పెక్టర్లు అబ్బయ్య,గోపి, ఏఏఓ సల్మాన్ పాషా, మట్వాడా క్రైమ్ ఎస్.ఐ విఠల్, ఏ.ఎస్.ఐ శివకుమార్,హెడ్‌కానిస్టేబుళ్ళు నజీం పాషా, ఆహ్మద్, జంపయ్య,కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది ప్రవీణ్, నగేష్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

పారిశుశుద్ధ్య చర్యలు చేపట్టాలి

పంచాయతీ కార్యదర్శికి ప్రజల వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో మల్లారం గ్రామంలోని 8వ వార్డులో పారిశుధ్య పనులకు చర్యలు చేపట్టాలని ఆవార్డు ప్రజలు మెట్టు మల్లేష్,పల్నాటి శేఖర్,దేనవేన నర్సయ్య, కుసుమ రాజమల్లు,కనకయ్య, జంపయ్య, కన్నెవేమ లక్ష్మన, స్వామి, సమ్మయ్య, వేణు, ఐలయ్య తదితరులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రాజుకు పంచా యతీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వార్డు వాసులు మాట్లాడారు వానాకాలంలో కావడంతో డ్రైనేజీల్లో చెత్త,చెదారంతో నికేడిపోయి మురుగు నీరు ఇళ్లలోకి చేరుతొందని వాపోయారు.చెత్త,చెదరంతో పాములు,తేళ్లు, రోడ్లపై మురుగు నీరు ప్రవహించడంతో దోమలు,ఈగలు బెడద ఎక్కువై సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వార్డులో చెత్తా, చెదారం తొలగించి, రోడ్లను శుభ్రం చేస్తూ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు.

గురుపౌర్ణమి కి ముస్తాబైన బాబా దేవాలయం

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు

హాజరుకానున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత షిరిడి సాయి బాబా దేవాలయం గురు పౌర్ణమి పర్వదినానికి ముస్తాబు అవుతుంది. ఈనెల 21 ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని అర్చకులు తెలిపారు.

పూజా కార్యక్రమాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. గురు పౌర్ణమి మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కపకు పాత్రులు కావాల్సిందిగా అర్చకులు వినయ్ తెలిపారు.

రూ.2.50 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద బాధిత కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలువురికి అండగా నిలుస్తున్నారు.అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిలు ఇప్పిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ క్రమంలో కాటారం మండలంలోని దేవారంపల్లి గ్రామానికి చెందిన చీమల సాయిరాజ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు మంత్రి దష్టికి తీసుకపోయారు. వెంటనే దుద్దిళ్ల స్పందించి వైద్య ఖర్చుల కోసం సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి మంత్రి ఆసుపత్రి సహాయకుడి ద్వారా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు.ఇందుకు బాధితురాలు కుటుంబం మంత్రికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.